
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 20, జూన్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో..

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

భువనగిరి రూరల్ జూన్ 19 ప్రభాతవార్త :

పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయి

భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

# అర్హులైన ప్రతి ఒక్కరికీ.. ఇందిరమ్మ ఇండ్లు

మోతె, జూన్19 ప్రభాతవార్త

రాష్ట్రములో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మోతె మండలంలోని విభళాపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్య లు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవేర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున కేటాయించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియన్నారు. విభళాపురం గ్రామంలో

నల్లగొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా

# రైతు భరోసా నిధులు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ కలెక్టరేట్ జూన్ 19, ప్రభాతవార్త



నల్లగొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా రైతు భరోసా నిధులు వచ్చినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం నాటికి రైతు భరోసా కింద జిల్లాలోని 4 లక్షల 75 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 516 కోట్ల రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కింద నల్గొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు వచ్చాయని, మొత్తం 5 లక్షల 65 వేల 803 మంది రైతులకు 738 కోట్ల 67 లక్షల 60 వేల రూపాయలు వచ్చినట్లు ఆమె తెలిపారు. రైతు భరోసా కింద రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అయిన మొత్తాలను రైతులు ఎరువులు ,వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పనులకువినియోగించాలని కోరారు. అలాగే కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 20 లోగా రైతు భరోసాకై దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకుగాను బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను రైతు వేదికలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు భరోసా కై కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులనుండి వచ్చిన దరఖాస్తులను శుక్రవారం రాత్రి 8 గంటల లోపు ఆన్ లైన్ డేటాను పూర్తి చేయాలని, ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.




# సంస్కరణల వైపు.. అడుగులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యక దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాలు ఏర్పడతాయి. సమర్థవంతమైన పాలన అందించకపోతే ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలలో ప్రజలు సంక్షేమానికి కృషిచేసే పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తారు. ప్రజల విశ్వాసం ఉన్నంతవరకే రాజకీయ పక్షాలు అధికారంలో ఉంటాయి. ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత గద్దె దిగటం ఖాయం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను గెలిపించవచ్చు, ఓడించవచ్చు. ఓటు ఒక ఆయుధం లాంటిది. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి రాష్ట్రాలు తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. సమర్థవంతమైన ప్రభుత్వాలే ప్రజలకు మంచి పరిపాలన అందించగలుగుతాయి.

ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల సంఘం

కొనసాగుతున్న గుర్తింపు ప్రక్రియ

ఈనెల 23 లోపు బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు

100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు

యువకులంతా ఓటు హక్కు వినియోగించుకునేలా కార్యాచరణ

2 లో..

## 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం

ఈ క్రమంలోనే ఓటింగ్ వ్యవస్థను మరింత సరళీకృతం చేసేందుకు ఎన్నికల సంఘం సంస్కరణలు చేపడుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. యువత ఓటు హక్కును వినియోగించుకునేలా సంస్కరణలు చేపట్టింది. దేశ భవిష్యత్తు, ప్రభుత్వాల ఏర్పాటు యువతపై ఆధారపడింది. ఈ క్రమంలోనే యువతను పోలింగ్ కేంద్రాల వైపు నడిపించేలా



# సంస్కరణల వైపు అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల సంఘము, అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్ల సంఖ్యను 1200 కు తగ్గిస్తూ ఎన్నికల సంఘము ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇక జరగబోయే ఎన్నికలలో 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 1200 మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించే ప్రక్రియలో సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్స్ అనుమతించరు. ఈ సమస్యను తీర్చేందుకుగాను ఎన్నికల సంఘము పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయనుంది. కాగా తక్కువ పోలింగ్ నమోదయ్యే పట్టణ ప్రాంతాల్లోనే 1200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. నల్గొండ జిల్లాలో ఈ విధమైన కేంద్రాలను 182 వరకు అధికారులు గుర్తించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలు పెరగనున్నాయి. ప్రస్తుతము 3533 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని భువనగిరి లో 257 పోలింగ్ కేంద్రాలు, ఆలేరు నియోజకవర్గంలో 309, తుంగతుర్తి లో 326, సూర్యాపేటలో 271, కోదాడలో 296, హుజూర్నగర్ లో 308, నకిరేకల్లో 311, మునుగోడులో 317, నల్లగొండలో 288, మిర్యాలగూడలో 264, నాగార్జునసాగర్ లో 306, దేవరకొండ నియోజకవర్గం లో 32 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. దేవరకొండ నియోజకవర్గం లో 1,32611 మంది పురుష ఓటర్లు, 1,31,800 మహిళా ఓటర్లు ఇతరులు 19 మంది ఉన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1,16,278 మంది పురుష ఓటర్లు1,21,300 మహిళా ఓటర్లు ఇతరులు 19 మంది ఉన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గంలో 1,16, 222 మంది పురుష ఓటర్లు, 1,21,313 మంది మహిళా ఓటర్లు 26 మంది ఇతరులు ఉన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో 1,22, 222 మంది పురుష ఓటర్లు, 1,29,133 మంది మహిళా ఓటర్లు 56 మంది ఇతరులు ఉన్నారు. మునుగోడు నియోజ కవర్గంలో 1,29,235 మంది పురుష ఓటర్లు, 1,30,688 మంది మహిళా ఓటర్లు ముగ్గురు ఇతరులు ఉన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో 1,25,991 మంది పురుష ఓటర్లు, 1,29,316 మంది మహిళా ఓటర్లు నలుగురు ఇతరులు ఉన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో 1,22,663 మంది పురుష ఓటర్లు, 1,30,430 మంది మహిళా ఓటర్లు 17 మంది ఇతరులు ఉన్నారు. కోదాడ నియోజక వర్గంలో1,20,150 మంది పురుష ఓటర్లు,1,27,077 మంది మహిళా ఓటర్లు 20 మంది ఇతరులు ఉన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో 1,19,999 మంది పురుష ఓటర్లు,1,26,424 మంది మహిళా ఓటర్లు 14 మంది ఇతరులు ఉన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో1,29,654 మంది పురుష ఓటర్లు, 1,31,697 మహిళా ఓటర్లు ఆరుగురు ఇతరులు ఉన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 1,18,297 మంది పురుష ఓటర్లు, 1,19,931 మంది మహిళా ఓటర్లు 20 మంది ఇతరులు ఉన్నారు. భువనగిరి నియోజకవర్గం లో 1,09,820 మంది పురుష ఓటర్లు 1,12,830 మంది మహిళా ఓటర్లు ఒక్కరు ఇతరులు ఉన్నారు. ఇక బి ఎల్ ఓ లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నారు. ఓటర్ల జాబితా లను సవరించడంలో బిఎల్వోలు ప్రధాన పాత్ర వహిస్తారు. ఎన్నికల సంఘం వెబ్సైట్లో బిఎల్ఓ ల వివరాలను పొందుపరిచి ఈనెల 23 లోగా గుర్తింపు కార్డులు అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్లకు మించి ఉండకుండా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుంది. రెండు మూడు రోజుల్లో ఎక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలను గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిక లు పంపనున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎన్నికల సంఘము ఎన్నికల నిర్వహణలో నూతన సంస్కరణలను ప్రవేశపెడుతూ అమలు చేస్తుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు, పోలింగ్ కేంద్రాలలో అసౌకర్యం కలగకుండా పలు రకాల చర్యలను, విధానాలను రూపొందిస్తూ అమలు చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**(మొదటి పేజీ తరువాయి..)**



146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కూడా వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ లతో కలిపి 400600 చదరపు అడుగుల్లో నిర్మించాలని పేర్కొన్నారు. బేస్మెంట్ పూర్తి అవ్వగానే లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలతో కలిపి మొత్తం 5 లక్షలను నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడనున్నాయని మంత్రి చెప్పారు. జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి రెండు విడతలలో రెండు లక్షలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఒక లక్ష వచ్చాయని లబ్ధిదారులు మంత్రికి తెలపగా మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమమ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని



తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు. గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకొని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి నెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు.గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతో సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణిని బంగాళాఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని గుర్తు చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులు ఇబ్బంది పడకుండా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజల కొరకు సంక్షేమ పనులు ఒక్కోకిటి అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుందన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్య సేవలు, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకి 500 బోనస్, 40 శాతం డైట్ ఛార్జీల పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీల పెంపు, 200 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్ లో పడతాయని తెలిపారు. ప్రజలందరూ మంచిని మంచిగా తీసుకోవాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాన్ని కి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉండాలని కోరారు.కోదాడ శాసనసభ్యురాలు యన్. ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ,ఆర్డీవో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ అంజనేయులు, హౌసింగ్ ఏఈ నాగరత్నమ్మ ,కార్యదర్శి సురేష్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, ఏం గురువారెడ్డి,మాజి జెడ్పిటిసిలు పి.పుల్లారావు ,మాత్యానాయక్, మాజీ ఎంపిపి ఆశ శ్రీకాంత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు అరవపల్లి గణేశ్ మండల నాయకులు సామ చిన్న వెంకటరెడ్డి, పులి ఈదయ గౌడ్, గుండ్ల లక్ష్మారెడ్డి,యం. వెంకటేశ్వర్లు, దోసపాటి చిరంజీవి, రామాచారి, సంజీవ, కే. శ్రీను, సత్యం, బాలకృష్ణ,నవీన్ యాదవ్, అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా గురువారం భువనగిరి మండలపరిధిలోని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన బండ సోమారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ లు వీరారెడ్డి, భాస్కరరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలనిస్తున్న ఆపరేషన్ చేయూత

**జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారు**

**- 12 మంది మావోయిస్టులు ఎస్పీ ఎదుట లొంగుబాటు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 19 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (12) మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై అరణ్యాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారని అన్నారు. వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది మావోయిస్టులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. ఇందులో తొమ్మిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరితోపాటు 12 ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 81 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిజాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపెడుతున్నారని అన్నారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ, చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నదని సరిహద్దు గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా 2025 జనవరి నుంచి నేటి వరకు వివిధ కేడర్లలో పని చేస్తున్న 294 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగిందని అన్నారు. ఇకపైన ఎవరైనా లొంగిపోదలుచుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్, లేదా బంధువుల ద్వారా గాని, నేరుగా అధికారుల ను సంప్రదించి జనజీవన స్రవంతిలో కలవాల్సి ందిగా ఎస్పీ కోరారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 294 మావోయిస్టు దళ సభ్యులు వివిధ ఈపీసీఎం 03, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియా మెంబర్లు 107, ఆర్పీసీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్/కేఏఎంఎస్ఎస్ 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్డీ మెంబర్లు 21 జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగినది.ప్రస్తుతం సీపీఐ (మావోయిస్టు) సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో ఉన్నది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలో మావోయిస్టు దళాలకు సహకరించకూడదు. మావోయిస్టుల సమాచారాము తెలిసినట్లయితే వెంటనే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ లో గాని లేదా జిల్లా ఉన్నతాధికారులకు గాని తెలియజేయాలి. ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో (20) మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగింది, అలాగే (12) ఆయుధాలను కూడా జప్తు చేయడం జరిగింది.

# నలుగురు దొంగల అరెస్ట్ చేసిన కోదాడ పట్టణ పోలీసులు

**ఇద్దరు మైనర్స్.**
**11 లక్షల విలువ గల 8 తులా భంగారం,**
**250 గ్రా.వెండి,**
**2.20 లక్షల విలువ గల బైక్,**
**60 వేల విలువ గల మూడు సెల్ ఫోన్స్ సీజ్.**
**ఏ 1 ఫణి చెంద్ పై ఉమ్మడి జిల్లాలో 17 దొంగతనం కేసులు.**



**సూర్యాపేట జూన్ 19 ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ . ఎస్పి వెంట కోదాడ డి ఎ స్ పి శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, ఏ స్ ఐ హానుమ నాయక్, పోలీసు సిబ్బంది. కేసు చేదనలో బాగా పని చేసిన సిబ్బందిని ఎస్పి అభినందించి రివార్డ్ అందించారు.ఎస్పి మాట్లాడుతూ నిందితులు రాత్రిపూట తాళం వేసి ఉన్న ఇండ్లని టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి విలువైన బంగారు వెండి ఆభరణములు దొంగలించుకు వెళ్తారు, ఒంటరిగా ఉన్న వృద్ధులను, ఒంటరిగా వాహనంపై ప్రయాణిస్తున్న మహిళలను టార్గెట్ చేసి మహిళలపై గల బంగారు ఆభరణాలు లాక్కొని చైన్ స్నాచింగ్ చేస్తారు అన్నారు. గత నెలలో కోదాడ పట్టణంలో ఒంటరిగా ఉన్న మహిళ వద్ద చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు, అలాగే మునగాల పరిధిలో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు, కోదాడ ఇన్స్పెక్టర్, మునగాల ఇన్స్పెక్టర్ అధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేసినారు. ఇవి రెండు కూడా ఖరీదైన కే టీ మ్ బైక్ పై చేసినట్లు గుర్తించాం అన్నారు. పోలీసు ప్రయత్నాలు చేస్తుండగా నమ్మదగిన సమాచారం పై కోదాడ, హుజూర్ నగర్ పట్టణాలకు చెందిన 4 గురు నిందితులను కోదాడ లో కోదాడ పట్టణ పోలీసుల. అదుపులోకి తీసుకోవడం జరిగినది. వీరిని విచారించగా దొంగతనాలకు పాల్పడుతునట్లు ఒప్పుకున్నారు. ఇందులో ఇద్దరు మైనర్ బాలురు ఉన్నారు వీరిని జూవెనల్ కోర్టుకు హజరారుస్తాము అన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కటినంగా చర్యలు తీసుకుంటాం, అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న వారిపై షీట్స్ నమోదు చేస్తున్నాము అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఎవరైనా అనుమానితులు తారసపడితే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి అన్నారు. వీరి నుండి మొత్తం 7 కేసుల్లో 11 లక్షల విలువగల 8 తులాల బంగారం, వెండి, ఖరీదైన కెటిఎమ్ బైకు, 60 వేల విలువగల మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఏ 1 , ఏ 2 వ ఇద్దరు పరిచయస్థులు.కేసును ఛేదించటంలో చాకచక్యత ప్రదర్శించిన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ కె . శివ శంకర్ గారి ఆధ్వర్యములో యస్ ఐ బి. సుధీర్ కుమార్ , బి. హనుమాన్ , యాచ్ సి లు తీ. శ్రీనివాస్, కరుణాకర్, కృష్ణ , పిసి లు యల్లారెడ్డి, కొండలు, సతీష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ని పర్యవేక్షణ చేసిన కోదాడ డి ఎస్ పి యం. శ్రీధర్ రెడ్డి ని సందర్భంగా అభినందించడం రివార్డ్స్ ప్రకటించడం జరిగినది.

## నేరాలు-దారుణాలు

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి:

*ఆత్మకూరు(ఎం), జూన్ 19 ప్రభాతవార్త:*

విద్యుదాఘాతానికి గురై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ సుధాకర్ రెడ్డి మంగళవారం మృతి చెందాడు. మండలంలోని తుక్కాపురం గ్రామం మధిర పోసానికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ సుధాకర్ రెడ్డి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. గురువారం మృతుని కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ కట్టెకోల హన్మంతు గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిత్తార్ల అనిల్ గౌడ్, ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ యాస సుభాష్ రెడ్డి, నాయకులు తండా శ్రీశైలం, భాషబోయిన పాపయ్య, దొంతరబోయిన భాస్కర్, మల్లేష్, పాశం అనంతరెడ్డి, యాస సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**నూతనకల్.. జూన్ 19 ప్రభాత వార్త...**



మండల పరిధిలోని మిర్యల గ్రామానికి చెందిన పెద్దింటి లింగస్వామి ఎద్దు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందినట్లు వారు తెలిపారు ఎద్దు విలువ సుమారు 90000 ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరారు

## పొలం దున్నుతుండగా ట్రాక్టర్ బోల్తా రైతు మృతి

**తిప్పర్తి జూన్ 19 ప్రభాత వార్త**



తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలోని తిప్పలమ్మ గూడెం గ్రామానికి చెందిన దేవి రెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి లింగారెడ్డి వయసు 51 సంవత్సరాలు అను అతడు గ్రామ శివారులోని తన యొక్క పొలాన్ని తన ట్రాక్టర్ తో తేదీ 19.6.2025 నాడు దున్నుచుండగా సుమారు ఉదయం 10:15 నిమిషాల సమయంలో అట్టి ట్రాక్టర్ బురదలో దిగబడగా ట్రాక్టర్ ను బురద నుండి బయటకు తీయడానికి ట్రాక్టర్ను రేస్ చేయగా ట్రాక్టర్ ముందు భాగం లేచి తిరగబడగా ట్రాక్టర్ సీట్లో ఉన్నటువంటి వెంకట్ రెడ్డి ట్రాక్టర్ ఇంజన్ కు మరియు నాగళ్ల మధ్య ఇరుక్కుపోయి చాతికి మరియు కుడికాలు కు ఇతర చోట్ల బలమైన గాయాలయి అక్కడికక్కడే చనిపోయినాడని మృతుని భార్య అయిన దేవి రెడ్డి సరిత ఫిర్యాదు చేయగా తిప్పర్తి ఎస్ఐ గారు తిప్పర్తి ఏఎస్ఐ గారు ఎస్.రామమూర్తి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు. మృతునికి ఒక కొడుకు ఒక కూతురు సంతానం కలరు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 19:** శస్త్రచికిత్స అనంతరం యశోద ఆసుపత్రిలో కోలుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నోముల భగత్ కుమార్ లు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కరీంనగర్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

*పెద్దవూర జూన్ 19 ప్రభాతవార్త*



పెద్దవూర మండల పరిధిలో పులిచెర్ల గ్రామంలో గత సంవత్సరం వానాకాలంలో రైతు భరోసా నిధులను మరియు 202425 సీజన్లో చాలామంది రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేయలేదు. అలాగే రెండు లక్షలు పైగా ఉన్నటువంటి రుణమాఫీని రైతులు బ్యాంకులకు చెల్లించిన, ఇంతవరకు రుణమాఫీ పూర్తిగా చేయలేదు. పులిచెర్ల టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల వ్యవసాయ అధికారి కలిసి మా పులిచర్ల గ్రామ రైతులకు రుణమాఫీ నిధులు, పెండింగ్ రైతు భరోసా నిధులను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక లక్ష్మయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు వీరబోయిన వెంకటయ్య ,టిఆర్ఎస్ మండల నాయకులు బాలగోని ఎల్లయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి, మాజీ వార్డ్ మెంబర్స్ గుడిగపాక సత్యనారాయణ, జిల్లా కొండలు, మద్దిమడుగు సత్యం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



**పెద్దవూర జూన్ 19 ప్రభాతవార్త** జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెదవుర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు,నోట్బుక్ లు వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు సరిపడ బాత్రూంలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లాలో చాలా పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వెంటనే కొత్త భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాల సర్వే నిర్వహించి, పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు, మండల నాయకులు తరుణ్, నగేష్,గోపాల్,నాగేందర్, లక్షీ ్మ, స్వరూప పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 19:*

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హాలియా పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కేక్ కట్ చేసిన అనంతరం కుల గణనపై చర్చించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు



కుందూరు వెంకట్ రెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ హరి నాయక్, నకిరేకంటి సైదులు, అమరేందర్ రెడ్డి,నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ మధు,సందీప్ రెడ్డి, చందు , రాజు సూరి, బాలకృష్ణ, గుర్రంపోడు యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండెబోయిన వేణు గౌడ్, నిడమనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంగరాల జానయ్య, సీనియర్ నాయకులు అన్నెపర్తి శివాజీ శర్మ,ఎస్సి సెల్ అధ్యక్షుడు రంజిత్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మద్దాల భాను, , విఘ్నేష్, రాకేష్ రెడ్డి, మహేష్, మల్లికంటి కోటేష్, షరుపుద్దీన్, యాదగిరి రెడ్డి,బిల్లకంటి మహేష్,పెరుమాళ్ల మహేష్,పవన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 19** నాయకులు ఏఐసిసి మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ముప్పారం గ్రామంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుక లో ముఖ్యఅతిథిగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ సభ్యుడు ముంగి శివ మారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, ముప్పారం మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య కంచి పాపయ్య, అల్లంపల్లి ప్రసాద్, యాదగిరి, అశోక్, సైదయ్య, వెంకటరమణ, గంగాధర్, నరసింహ, శంకర్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేయాలి



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా**

*మునగాల జూన్ 19 ప్రభాతవార్త*

బీసీలకు 42 శాతంకు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తానంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమ చేపడతామని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుందనీ, 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, కేంద్రంపై నెట్టి తప్పించుకో వడానికి ప్రయత్ని స్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ, 73 74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 24326 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిందన్నారు.




# చిరు వ్యాపారుల దుకాణాలను తొలగిస్తే ఊరుకోం...

*కోదాడ, జూన్ 19, ప్రభాతవార్త:*



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన మండపం ఏరియాలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను బలవంతంగా తొలగింప చేస్తే సహించబోమని పట్టణ అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో మండపం ఏరియాలో డబ్బాకొట్లు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ గత యాభై సంవత్సరాలుగా అప్పటి గ్రామపంచాయతీకి, ప్రస్తుతం మున్సిపాలిటీకీ పన్నులు చెల్లిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారి డబ్బా కొట్లను తొలిగించాలని, లేని యెడల మేమే బలవంతంగా డబ్బా కొట్లు తొలగిస్తామని మునిసిపాలిటీ భయభ్రాతులకు గురి చేయడం అన్యాయమన్నారు. గత నలభై, యాభై ఏళ్ళుగా నిరుపేదలైన వారు డబ్బాకొట్లు ఏర్పాటు చేసుకొని బతుకుతుంటే వారిని అక్కడనుంచి వెళ్ళగొట్టాలని చూడటం, వారి జీవనం మీద దెబ్బకొట్టడమేనన్నారు. ఒకవేళ మునిసిపాలిటీ వారు బలవంతముగా ఆ డబ్బా కొట్లను తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదని, ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనన్నారు. ఈ విషయముపై డబ్బాకొట్టు దుకాణం దారులు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా వారి తరపున వీర్లాల ప్రవీణ్ కుమార్ హైకోర్టులో వాదనలు వినిపించగా గౌరవ హైకోర్టు సానుకూలంగా స్పందిస్తూ ఆ డబ్బా కొట్లను తొలగించరాదని ఆదేశాలు జారి చేసినట్టు వారు తెలిపారు. ఈ సమావేశంలో డబ్బాకొట్టు దుకాణం దారుల సంఘం అధ్యక్షుడు షేక్ నయూమ్, గౌరవ అధ్యక్షుడు, తీరిశ రాష్ట్ర నాయకుడు బొలిశెట్టి కృష్ణయ్య, ది.శి.। నాయకుడు మేకల శ్రీనివాసరావు, ది.శి.। పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీదీ ముస్తఫా, కందరబోయిన వేలాద్రి, తీళిళీ పార్టీ టౌన్ జనరల్ సెక్రెటరీ కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్ పలువురు డబ్బాకొట్టు దుకాణం దారులు షేక్ దస్తగిరి, నరహరి, కర్ల రాజు, సింహాచలం, రావూఫ్, సోమపంగు సైదులు, మోలానా, సైదులు, మహమ్మద్, అబ్దుల్ రహీం, రాంబాబు, హుస్సేన్బీ, దస్తగిరి, లక్ష్మీ ్మ, కల్పన, స్రవంతి, గోపాలకృష్ణ, ముస్తఫా, ఆరిఫ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ



*కోదాడ, జోన్ 19, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అభినయ్, ఎర్నేని వెంకటరత్నం బాబు లు అన్నారు. గురువారం 15వ వార్డులో చదువుకునే 75 మంది పేద విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజీమ్ ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా పేద పిల్లలకు ఉపయోగపడే విధంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని బాబు ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు షేక్ బాజన్, మాజీ కౌన్సిలర్లు షాబుద్దీన్, షఫీ పాఠశాల హెచ్ఎం భూపాల్‌రెడ్డి, జిల్లాజనరల్‌సెక్రటరీవిజయ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కోదాడ, జూన్ 19, ప్రభాతవార్త:*

కోదాడ అవుట్డోర్ సబ్స్టేషన్లోని కోదాడ టౌన్ 2, కోదాడ టౌన్ 3 ఫీడర్లు లకు అత్యవసరంగా మరమ్మతులు చేయవలసి ఉన్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ఏఇ నరసింహ నాయక్ గురువారం తెలిపారు. ఈ రెండు ఫీడర్ల పరిధిలోని నయా నగర్, లక్ష్మీ ్మపురం, మరియు భవాని నగర్ కు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



*కోదాడ, జూన్ 19, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వంగవీటి. రామారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీ ్మనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల.కోటేశ్వరరావు కౌన్సిలర్ల తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకుడు రాహుల్ గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు, గంధం. యాదగిరి, సైదా నాయక్, రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, బాగ్దాద్, తేప్పని శ్రీను, పాశం శ్రీను, నజీర్, సూర్యనారాయణ, భాజాన్, ముస్తఫా, ధావల్, రజనీకాంత్, జనార్ధాన్, ఖాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణలో మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*అనంతగిరి జూన్ 19 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని గోండ్రియాల గ్రామానికి చెందిన నెలకూర్తి ఉపేందర్ రావు కూతురు, కుమారుడిలా పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, గొండ్రియాల సింగిల్విండో చైర్మన్ నెలకుర్తి ఉషారాణి హనుమంతరావు,

## ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

*నడిగూడెం, జూన్ 19, ప్రభాతవార్త:*



బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ఉపాధ్యాయులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన తో పాటు మధ్యాహ్న భోజనం అందజేస్తున్నట్లు విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, శారద, నందిగామ రామారావు, శ్రీనివాసరావు, రమాదేవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విరాళంగా బియ్యం అందజేత



*నడిగూడెం, జూన్ 19, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన వజ్రాల కమలమ్మ మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు గురువారం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు, జయ సీతా రామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వల్లెపు శ్రీనివాస్ మృతురాలి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యాన్ని నూనె డబ్బాను అందజేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాచారి, తిరుమలేష్, నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి



*నడిగూడెం, జూన్ 19, ప్రభాతవార్త:*

జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్ని గ్రామాల్లో నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ దిమ్మెల నిర్మాణంలో భాగంగా గురువారము శ్రీరంగాపురం గ్రామంలో దిమ్మె నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ యలమర్తి రాము మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలను నిర్మించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. జండాలను ఆవిష్కరించాలన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం సాధించిన విషయాలను గ్రామాల్లో తెలియజేయాలన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఏబిసిడి వర్గీకరణ సాధించటం రిజర్వేషన్లు అమలు జరిగేలా కృషి చేశారన్నారు. పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, మిట్ట గనుపుల మోషె, పందికి నవీన్ కుమార్, కందుకూరి మధు, నాగేశ్వరరావు, శ్రీను, కృష్ణయ్య, సత్యం, వీరయ్య, వీరబాబు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్ కుమార్, గిరి, సుధాకర్, వినయ్, పాపయ్య, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుంది

*వలిగొండ జూన్ 19 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి ఎస్ భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల, తల్లిదండ్రుల, గ్రామ పెద్దల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దాదాపు 60, 70 మంది తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. గతంలో ఈ పాఠశాలలో ఇద్దరే విద్యార్థులు చదువుకునేవారు. ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ కృష్ణమూర్తి, తోటి ఉపాధ్యాయులు కలిసి ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో ప్రస్తుతం 35 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం జరిగిందని. గ్రామంలోని పెద్దలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే శిక్షణ కలిగిన ఉపాధ్యాయుల చేత మెరుగైన విద్యల బోధించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండరని, కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే విద్యావంతులైన



ఉపాధ్యాయులు ఉంటారని అది గమనించి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల్ని చేర్పించాలని కోరారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరినందుకు మొగిలిపాక గ్రామం తల్లిదండ్రులకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారవేత్త, మాజీ మచ్చ గిరి గుట్ట చైర్మన్ బుద్ధసాని కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

*బీబీనగర్, జూన్ 19 ప్రభాతవార్త*

:విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ్ రెడ్డి, మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డిలు అన్నారు. మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు, లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ 55 పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరిగె శ్రీధర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి తంతరపల్లి ప్రదీప్ గౌడ్,



మారబోయిన వర్మ ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్, టౌన్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, మాజీ ఉపాధ్యక్షులు పంజాల సదానంద గౌడ్ నాయకులు పృథ్వి, తొర్పునూరి మున్న, జుర్రు చందు యాదవ్, జేరిపోతుల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

*ఆత్మకూరు(ఎం), జూన్ 19 ప్రభాతవార్త:*



మండలంలోని పోతిరెడ్డిపెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు తాజా మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ విరాళంగా రూ. 10,000 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టంను గురువారం పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి గనగాని మల్లేశం గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మక్తాల నర్సయ్య గౌడ్, వివికే మక్తాల విజయలక్ష్మి, గ్రామ పెద్దలు కన్నెబోయిన దశరథ యాదవ్, తాళ్ళపల్లి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

*బీబీనగర్, జూన్ 19 ప్రభాతవార్త*



:భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించిందని తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని చిన్న రావులపల్లి, రుద్రవెల్లి గ్రామాల్లో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు మండలంలో ఈనెల 3న ప్రారంభమైన సదస్సులు 19న చిన్న రావులపల్లి రుద్రవెల్లి గ్రామాల్లో జరిగిన సదస్సులతో అన్ని గ్రామాల్లో ముగిసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా రెండు బృందాలు ఏర్పాటు చేసుకుని నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 869 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వెంకిర్యాల గ్రామంలో అత్యధికంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. బాగ్దాయరా గ్రామంలో ఎలాంటి దరఖాస్తులు రాలేదని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాయబ్ తహసిల్దార్ డి. భగత్, సీనియర్ సహాయకులు జి. ప్రదీప్, మండల అడిషనల్ గిర్దవరి ఆర్. వెంకట్ రెడ్డి, గిర్దవరి ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోని రైతులకు అవకాశం కల్పించాలి

*భువనగిరి రూరల్ జూన్ 19 ప్రభాతవార్త*



:భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో పలు కారణాల చేత భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోకుండా మిగిలిన రైతులకు మరో మారు అవకాశం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం భువనగిరి మండలం రాయగిరి రెవెన్యూ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయి గూడెం, జమ్మాపురం, గ్రామాలకు సంబంధించి రాయగిరి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలపైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భువనగిరి తహశీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50, 60 సంవత్సరాలుగా అనేకమంది దళితులు, గిరిజనులు, పేదలు ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున సాగు చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, కొంతమందికి పట్టాలు ఇచ్చినప్పటికీ, మరి కొంతమందికి నేటికీ పట్టాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ భూమి సేద్యం చేసుకుంటున్న నిరుపేద రైతులందరికీ పట్టా సర్టిఫికెట్లు, నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టం పేరుతో పేదలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది ఈ ప్రభుత్వము భూభారతి చట్టంలో పేదలు ఎదుర్కొంటున్న ప్రతి భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. భూ సమస్యలపై స్వీకరిస్తున్న దరఖాస్తులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కూకట్ల శ్రీశైలం, కొండమడుగు చంద్రయ్య, గౌరయ్య, కృష్ణ, బాలరాజు, స్వామి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్తయ్య తో పాటు వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## యూనిటీ ఫార్మసి కళాశాలలో ఇంటర్వ్యూలు

*భువనగిరి రూరల్ జూన్ 19 ప్రభాతవార్త*



:భువనగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి లో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో చివరి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎంఎస్ఎన్ లాబరేటరీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించగా16 మంది విద్యార్థులు ఎంపిక కావడంతో వారిని కళాశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన సందర్భంగా విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, డాక్టర్ మోహిని, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, ప్రియాంక, అమర్నాథ్,నాగరాజు, మరియు ఎం ఎస్ ఎన్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

## స్మశాన వాటిక భూమి కబ్జా నుండి కాపాడాలి

*బీబీనగర్, జూన్ 19 ప్రభాతవార్త*

:మండలంలో ని గూడూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 265లో గల ఎస్సీ కులాలకు చెందిన స్మశాన వాటిక భూమి కబ్జా కు పాల్పడిన వారిపై తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బింగి అలివేలు మంగ శ్రీనివాస్ తహసిల్దార్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. గ్రామానికి చెందిన ఎస్సి కులాల స్మశాన వాటిక సంబంధించిన 265 సర్వే నెంబర్లు 2 ఎకరాల 36 గుంటల భూమిని పక్కనే ఉన్న కంపెనీ యాజమాన్యం భూ కబ్జాకు పాల్పడి అందులో రూములు నిర్మించారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు 265 సర్వే నంబర్లు గల 2ఎకరాల 36 గుంటల భూమిని సర్వే నిర్వహించి హద్దు రాళ్ళు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ విలువైన భూమిని కబ్జా నుండి విడిపించాలని కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*ఆత్మకూరు(ఎం), జూన్ 19 ప్రభాతవార్త:*



లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎద్దు వెంకన్న, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, చిత్తర్ల అనిల్, వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబార్డినేట్ కు వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందిన ఎంపీడీవో నాగవేణి



రాజపేట జూన్ 19 ప్రభాతవార్త

రాజపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నాగవేణి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సబార్డినేట్ కు సేవలందించి అందరి మన్ననలు ప్రశంసలు పొందారు. గురువారం ఉదయం ఎప్పటిలాగే ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన సబార్డినేట్ కవిత అకస్మాత్తుగా గృహ తప్పి కింద పడిపోయింది. అదే సమయంలో అక్కడే ఉన్న ఎంపీడీవో నాగవేణి వెంటనే స్పందించి హుటాహుటిన రాజపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి కవితను తరలించారు. వైద్యాధికారి ప్రవీణ్ కు పరిస్థితిని ఎంపీడీవో వివరించారు. పలు పరీక్షలు చేసిన డాక్టర్ ప్రవీణ్ సెలైన్ బాటిల్ పెట్టించి అవసరమైన ఇంజక్షన్లు ఇచ్చి వైద్య సేవలు చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన సబార్డినేట్ కవిత పక్కనే కూర్చుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎంపీడీవో నాగవేణి ఆందోళన చెంది తల్లిలాగా సేవలందించారు. యథాస్థితికి వచ్చేవరకు బెడ్డు పక్కనే కూర్చుని అవసరమైన సహకారం చేశారు. బిపి తగ్గడం వల్ల, నీరసంతో కళ్ళు తిరిగి కింద పడిపోయినట్లు డాక్టర్ చెప్పి అవసరమైన మందులను, వైద్య సేవలను అందించారు. తిరిగి కార్యాలయానికి వెంట తీసుకొచ్చిన ఎంపీడీవో సబర్డినేటి కవితకు మానసిక ధైర్యాన్ని అందజేసి మధ్యాహ్నం వరకు కార్యాలయంలో విశ్రాంతి తీసుకునేందుకు అనుమతిచ్చారు. ఎంపీడీవో మానవత్వసేవల పట్ల కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది, అన్ని పార్టీల నాయకులు జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.

## సి పి ఐ మండల కార్యదర్శి గా మాణిక్యం

మోటకొండూర్ జూన్ 19 ప్రభాత వార్త



మండల సి పి ఐ మండల కార్యదర్శి గా గాదగాని మానిక్యం ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ప్రకటించారు. ఆయన గురువారం మాట్లాడుతూ మండల సి పి ఐ 4వ మహా సభల సందర్భంగా మానిక్యం ను మరోసారి మండల కార్యదర్శి గా నియమించినట్లుతెలిపారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్య మాట్లాడుతూ మండలంలోని ఉన్న ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలతో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం మండల పరిధిలోని ఆరెగూడెంలో డబుల్ బెడ్ రూమ్ లు నామ మాత్రంగానే కట్టాయని వాటికి విద్యుత్ సరఫరా, రోడ్డు సౌకర్యం లేదని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల నుంచి మండల మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు మోటకొండూరు బస్సు స్టాండ్ లో మౌలిక సదుపాయాలు లేవని, మండల కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ద్వారా గతంలో ప్రభుత్వ భూములను కమ్యూనిస్టు పార్టీలు పేదవారికి పంచిన భూములు గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలు సేద్యం చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందని, ప్రభుత్వ పథకాలు అమలులో అవకతవకలు జరిగితే సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు ధర్నాలు రాస్తారోకులు చేస్తామని డిమాండ్ చేశారు. 31 మంది మండల కౌన్సిల్ సభ్యులుగా మండల కార్యవర్గ సభ్యులు 9 మందిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు, వారితో పాటు మండల సహాయ కార్యదర్శులు గా ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులుగా పశువుల నరసింహ, బొల్ల శీను, పల్లె వెంకన్న, మంచాల రాధమ్మ, శనిగల భాగ్యమ్మ, బీరకాయల మల్లేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు

## అంబేద్కర్ నగర్‌లో ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన

తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేసిందని వెల్లగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుండేటి వీరారెడ్డి, పైడిపల్లి రవి, మర్సకట్ల బాబురావు, నున్నా శ్రీను, ఏఈ షేక్ ఆస్మా తదితరులు పాల్గొన్నారు.

## గో ఆధారిత వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

చింతపల్లి,19జూన్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సాయి సన్నిధి దేవాలయంలో రైతులకు ఈ నెల 23న గో ఆధారిత వ్యవసాయం విధానంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సాయి సన్నిధి చర్మన్ మంచికంటి ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేలతల్లినికాపాడి ప్రపంచానికి ఆరోగ్యకరమైన ఆహారం అందించేదిశగా రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈనెల 23న సాయి సన్నిధి దేవాలయ ఆవరణలో "గో ఆధారిత వ్యవసాయం చేద్దాం , భూమాతను, గోమాతను రక్షించుకుందాం" అనే అంశంపై రైతులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త, ప్రకృతి ప్రేమికులు, సాంప్రదాయ వ్యవసాయ విధానం పట్ల సమగ్ర అవగాహన కలిగిన సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానం, వాననీటి సంరక్షణ గురించి రైతులకు సాంప్రదాయ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనే రైతులు ముందుగా తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం గర్నిళ్ల రవి, ఫోన్ నెంబర్ 9440051920, కుంభం పుల్లారెడ్డి, ఫోన్ నెంబర్, 9866133824ను సంప్రదించాలని కోరారు. మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి



చింతపల్లి,19జూన్,ప్రభాతవార్త:

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉమ్మంతాలపల్లి మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధూపాటి రమేష్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరై మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, అవసరమైన పోస్టులు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం ధూపాటి రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని ,మన పాఠశాలలో చాలా చక్కటి బోధన జరుగుతుందని, మన ఊరు విద్యార్థులు మన ఊరు పాఠశాలలోనే చదవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో జగతి ఫౌండేషన్‌వారి సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాఠశాల తరుపున విద్యార్థులకు పలకలు, పెన్సులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమలత, జయశ్రీ, సంధ్య, వరలక్ష్మి, గ్రామపెద్దలు చంటి, మల్లేష్, నాగార్జున, యువజన కార్యకర్తలు, ఆశ వర్కర్, అంగన్వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సి ఈ సి బ్రాంచ్ ను తొలగించే ఆలోచనను విరమించాలి



మోటకొండూర్ జూన్ 19 ప్రభాత వార్త

మహాత్మ జ్యోతిబా పూలే బిసి బాలికల గురుకుల పాఠశాల (కళాశాల) లో సి ఈ సి బ్రాంచ్ ని తొలగించే ఆలోచన మార్చుకోవాలని బి జే పి మండల పార్టీ అధ్యక్షుడు య్యెల్లల శ్రీధర్ రెడ్డిఅన్నారు. గురువారం గురుకుల కళాశాల లో నిరసన తెలిపారు. బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు మాధురి మాటడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువుతో చెలగాటం ఆడుతుందని, మండల కేంద్రంలోని గురుకుల కలశాల లో వసతులు లేవని, సి ఈ సి గ్రూప్ ని ఇక్కడ నుండి వేరే జిల్లాకు మార్చే యోచనలో ఉన్న ఆలోచన మార్చుకొని, మా కళాశాల మాకే కావాలని కోరారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి మన కలశాలలో సి ఈ సి గ్రూప్ ని తరలించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బి జే పై ఎం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లేష్ తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



చండూరు,19జూన్,ప్రభాతవార్త:

చండూరు మండలం శిర్దేపల్లి గ్రామానికి చెందిన పలువురికి మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు బొమ్మరబోయిన సైదులు, సాయం ఆండాలు, తదితరులు పాల్గొన్నారు

## రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు



కొండమల్లేపల్లి,19జూన్,ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి, ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నెంబర్ డా. వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ. సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఆయల చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన అధ్యక్షుడు మంగ్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పసునూరి యుగేందర్‌రెడ్డి, మాద్గుల యాదగిరి, రమావత్ రాజు, పెద్ది శెట్టి సుధాకర్, గంధం సురేష్, లాలునాయక్, ఇస్లావత్ సురేష్, నీలం శ్రీనివాస్‌యాదవ్, వరికుప్పల శ్రీను, సందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థికి ఆర్థిక సహాయం

కొండమల్లేపల్లి,19జూన్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి వరకు చదువుకొని ఐఐటి భువనేశ్వర్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో సీటు సాధించిన ఇంద్రావత్ చందరకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. నాగేశ్వర్‌రావు తోటి ఉపాధ్యాయులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్కూల్స్‌కు ఏమాత్రం తగ్గకుండా విద్యార్థులకు నాణ్యమైన బోధన చేస్తూ ఉత్తమ ఫలితాలను సాధించడానికి ప్రతి సంవత్సరం కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనిమియాపై అవగాహన

తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త

ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనిమియా అనే వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, హెల్త్ సూపర్‌వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, వైద్య సిబ్బంది రాజశ్రీ, రాజకుమార్, సంజీవ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రాంబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త హర్ధాల్ గ్రామీణ బంద్‌లో కూలీలు పాల్గొనాలి

## వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య



**కేతేపల్లి జూన్ 19 ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ హర్థాలు, బందులో, ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. గురు వారం రోజున కేతపల్లి మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని రైతాంగ పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలి కనీస వేతనాలను అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలి గ్రామీణ ఉపాధి హామీ పని దినాల కుదింపును వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఢిల్లీలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50!! కలిపి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న హామీ ఒట్టి మాట గానే మిగిలిందని చెప్పారు రైతాంగ పోరాటం ఫలితంగా రద్దు చేసిన నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి సిద్ధపడుతుందని అందులో భాగంగానే విద్యుత్ సంస్కరణల చట్టాన్ని, మార్కెట్ ముసాయిదా సవరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడుతుందని చెప్పారు. రైతు పొలాల్లో మోటార్లకు మీటర్ల బిగించి చార్జీలు వసూలు చేయడానికి రంగం సిద్ధం చేసిందని చెప్పారు మార్కెట్ వ్యవస్థను ప్రవేట్ కార్పోరేట్ దళారీ సంస్థలకు అప్పగించడానికి సిద్ధపడుతుందని అన్నారు, దేశవ్యాప్తంగా సాగలో ఉన్న ఆదివాసి ఇతర పేదలకు పోడు హక్కుపత్రాలను ఇవ్వక పొగ అటవీ భూములను అదాని అంబానీ వంటి కార్పోరేట్ సంస్థలకు అప్పగించడానికి సిద్ధపడుతుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని సవరణ చేసి వేతనాలను పెంచాలని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా 14 రకాలు సరుకులను ఇవ్వాలని గ్రామీణ ఉపాధి పనిని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని పని దినాలను 200 రోజులకు కనీస వేతనాన్ని 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తుంటే తెలంగాణ ప్రాంతంలో ఎనిమిది కోట్ల పని దినాలను 6.5 కోట్ల పని దినాలకు తగ్గించడం ఆందోళన కలిగిస్తుందని తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఇండ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ పేదలతో పాటు గ్రామీణ పేదలకు ఇండ్లు నిర్మాణానికి 15 లక్షల రూపాయలు తోపాటు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని గ్రామీణ రోడ్లు, త్రాగునీరు కరెంటు సరఫరా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని ఉపాధిహామీ రక్షణ కోసం జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మె గ్రామీణ ఒదులో భాగంగా జరుగు ఆందోళనలో పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుజ్జ చిన్న వెంకులు. జిల్లా హాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య మండల నాయకులు వీరబోయిన సాదయ్య ఎడ్ల సైదయ్య ఆదిమల్ల నాగయ్య మన్నెం దుర్గయ్య పెరిక మల్లయ్య ఆది మల్ల నాగయ్య సుజాత తదితరులు పాల్గొన్నారు, అభివందనములతో చింతపల్లిలోర్దు మారజ్యిల్లా సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




# బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత

*ప్రభాతవార్త శాలిగౌరారం జూన్ 19*



ఈరోజు శాలిగౌరారం మండలం బైరవునిబండ గ్రామానికి చెందిన దండ సోమిరెడ్డి గారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సీఎంఆర్ఎఫ్ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా మంజూరైన 1,00,000/ లక్ష రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పడాల శంకర్, ఉపాధ్యక్షులు గౌస్ ,నాయకులు దండ శ్యామ్, పినికేశి వెంకట్ రెడ్డి, జయమ్మ, పూలమ్మ, సరోజనమ్మ, కెరేణుక చెక్కులు బాధితుడికి అందజేశారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వేముల

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్19*



భారత ప్రధాని గౌరవ రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు భావి భారత ప్రధాని గౌరవ శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ఇందిరమ్మ గాంధీ వద్ద కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి కార్మికుల, కార్శకుల, విద్యార్థుల కష్టాలు తెలుసుకున్నారు. ఈ దేశానికి ఒక్క దిక్సూచిగా రాహుల్ గాంధీ గారుఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. సామాన్య గోతుంక కాపాడలని జై భీమ్, జై సంవిధన్, జై బాపు అనే నినాదంతో ముందుకు వెళ్లన్నాము. రాహుల్ గాంధీ గారు ప్రధాని మంత్రి అయ్యే వరకు మేము అందరూ కష్టాపడుదాం రాహుల్ గాంధీ గారు నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పాస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, వార్డు కౌన్సిలర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్లో నోటు పుస్తకాల పంపిణీ

**ఎంఇఓ అంజయ్య**



**కట్టంగూర్, జూన్ 19, ప్రభాతవార్త,** ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలోని రెన్యువల్ విద్యార్థుల కు ఉచిత నోటు పుస్తకాలను మండల విద్యాధికారి అంబటి అంజయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ వసతిగృహ సౌకర్యలను వినియోగించుకొని విద్య నభ్యసించి, సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందుకు కావాల్సిన తమవంతు సహాయ సహకారాలను నిరంతరం అంద చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి గుజ్జుల శంకర్ రెడ్డి, సిబ్బంది వెంకట్ రెడ్డి, నర్సింహ , విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

**చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త** నల్లగొండలో నకిరికల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై, జిల్లా మంత్రులపై అవాకులు చవాకులు పలికిన నీవు ఒకసారి ఆలోచించుకోవాలని డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ లు అన్నారు. రైతులకు రైతు భరోసా నిధులు వేస్తే కళ్ళ మంట తోటి విమర్శిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పైన, ప్రభుత్వం పైన, మంత్రులపైన ఆరోపణలు చేస్తే తీవ్ర పరిమాణం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై, కాంగ్రెస్ పెద్దలపై విమర్శలు చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఇకనైనా విమర్శలు మానీ సక్రమ బుద్ధితో ఉండాలని అన్నారు. జిల్లా మంత్రులు చేతకాని వారు కాదని ఇద్దరు కలిసి జిల్లాలో బిఆర్ఎస్ అనేది లేకుండా చేశారని గుర్తు చేశారు. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రుణమాఫీ చేసిందని, రైతు భరోసా డబ్బులు బ్యాంకులో జమ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దులపురి కృష్ణ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, గంగాపురం గణేష్, షరీఫ్ తదితరులు ఉన్నారు.



# రైతుబంధు ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే

## టిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సయ్య గౌడ్



**కట్టంగూర్, జూన్ 19, ప్రభాతవార్త,** రైతు బంధు అంటే గుర్తొచ్చేది తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని బీఆర్ఎస్ కట్టంగూర్ మండల పార్టీ నాయకులు, పెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోలో పెట్టకుండా రైతు బంధు ఇచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. గ్రామాలకు నిధుల కేటాయింపులో రేవంత్ రెడ్డి సర్కార్ నిరక్ష్యం చేస్తుందన్నారు. పాలనా వైఫల్యాలు, ఇచ్చిన హామీలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, అది గ్రహించిన రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్, అంతటి నగేష్, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది యాదగిరిని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, జూన్ 19, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్గొండ పట్టణంలోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి గౌడ్ ని గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి యోగ క్షేమాన్ని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైద్యులను యాదగిరి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి మాద యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ ఎర్ర వెంకన్న గౌడ్ తదితరులు ఉన్నారు.



# పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశం**

**నల్గొండ కలెక్టరేట్ జూన్ 19, ప్రభాతవార్త:** పాఠశాల పరిశుభ్రత,మధ్యాహ్న భోజన పథకం అమలు, తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో గురువారం ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడం,అలాగే వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా పాఠశాలల్లో పరిశుభ్రత లోపం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు,హాస్టళ్లలో పరిశుభ్రత లోపం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల గదులు, ఆవరణ, వంటగది, టాయ్లెట్లు అన్ని శుభ్రంగా ఉంచాలని,పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, ఎక్కడైనా వాన నీరు నిలిచి ఉండేందుకు ఆస్కారం ఉంటే గుర్తించి తక్షణమే సులభంగా వాన నీరు వెళ్లే మార్గం చేయాలని, అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, మురుగు నీరు సులభంగా మురికి కాలువలోకి వెళ్లేలా చూడాలని చెప్పారు. విద్యార్థులుపాము ,తేలు కాటు కు గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్



తో పాటు, గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. రెండు వారాలలో వీటన్నింటిని పూర్తి చేయాలని అన్నారు.కేవలం విద్యాశాఖ ద్వారా మాత్రమే ఈ పనులన్నీ చేయడం కష్టమని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత విషయమై మండల ప్రత్యేక అధికారులు తక్షణమే వారి పరిధిలో సమావేశాలు నిర్వహించాలని, అలాగే అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, ఎక్కడైనా వర్షం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నా లేదా పాము, తేలు కాటు వంటి వాటికి గురైతే సంబంధిత ఎంఎస్ఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ప్రత్యేక అధి కారులు పాఠశాలలు, హాస్టళ్లలో బస చేయాలని, మహిళాధికారులు బాలికల పాఠశాలల్లో బస చేయాలని,పాఠశాల పరిశుభ్రతలో ఎంపీడీవోలు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడాపాడైపోయిన బియ్యం, కూర గాయలతో భోజనాన్ని తయారు చేయ వద్దని, వంటగదిని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్య తలెత్తి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. అలాగే పాఠశాలలోని అన్ని మూత్రశాలలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఎమ్ఎస్ వో లు, ఇతర అధికారులు, తదితరులు, ఈ టెలీ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# సైబర్ నేరాల పై పిర్యాదులు అందిన వెంటనే వారియర్స్ తక్షణమే స్పందించాలి

*నల్లగొండ ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త:*

మారుతున్న కాలానుగుణంగా లేటెస్టు టెక్నాలజీ తో సైబర్ నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని సైబర్ నేరాల పై పిర్యాదులు అందిన వెంటనే వారియర్స్ తక్షణమే స్పందించాలని అడిషనల్ ఎస్పీ రమేష్ ,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ లు అన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల తో జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలవల్ల ప్రజలు మోసపోతున్నారు తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమోెంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యలపై సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడదని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు అని వివరించారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ సెల్ ఫోన్ లోని డేటా ను






తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు . అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదు అని చెప్పారు . అధిక వడ్డీ ఆశా చూపి పెట్టుబడికి రెట్టింపు వస్తుందని ఆన్ లైన్ యాప్ లలో అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయి అని,జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని ,హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ NCRP portal (www.cybercrime.gov.in) లో పిర్యాదు చేయలని వివరించారు .

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు ఖండన

**.సైనిక సహకారాన్ని నిలిపివేయండి: సీపీఎం**

**సుభాష్ విగ్రహం దగ్గర నిరసన**

**నల్గొండ టౌన్ జూన్ 19, ప్రభాతవార్త:** ఇజ్రాయిల్ దాడులతో అతలాకుతలమోతున్న పాలస్తీనాకు సీపీఎం సంఘీభావం తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.గురువారం సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం దగ్గర ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలని నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. పాలస్తీనాలో చిన్నారుల, మహిళలపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ చర్యలను ఖండించారు. ఇజ్రాయిల్ క్రూరమైన దాడులపై మోడీ ప్రభుత్వం మౌనం వీడాలని, బాధిత పాలస్తీనా పట్ల మానవీయతను ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్‌ను ఓ మోసపూరిత రాజ్యంగా అభివర్ణించారు. ఇజ్రాయిల్ క్రూరమైన దురాక్రమణ చర్యలపై మోడీ ప్రభుత్వం మౌనంగా ఉందని, ఇది భారతదేశ మానవత్వపు వారసత్వానికి వ్యతిరేకమని చెప్పారు. హైదరాబాద్‌లో తయారు చేసిన డ్రోన్‌లను ఇజ్రాయిల్‌కు సరఫరా చేస్తున్నారని, వీటిని పాలస్తీనా, ఇరాన్‌లోని అమాయక ప్రజలపై ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఈ తరహా సైనిక సహకారాన్ని భారత్ తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 'పాలస్తీనా అరబ్బులకు చెందినది. హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు, ఇతరులు భారతదేశంలో కలిసి నివసిస్తున్నట్లే యూదులు, క్రైస్తవులు అక్కడ శాంతియుతంగా జీవించాలి' కానీ దీనికి విరుద్ధంగా, నేడు జియోనిస్టులు పాలస్తీనా పిల్లలను



కాల్చి వేస్తున్నారని, వారిని భవిష్యత్ ఉగ్రవాదులుగా ప్రకటిస్తున్నారని విమర్శించారు. పాలస్తీనా ప్రజల పోరాటం హిందూత్వ శక్తులు చిత్రించాలను కుంటున్నట్లుగా మతపరమైన లేదా ఇస్లామిక్ యుద్ధం కాదని చెప్పారు. బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా భారత దేశం చేసిన జాతీయపోరాటంతో సమానమైన పోరాటమని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయిల్ దాడులపై పూర్తిగా మౌనంగా ఉండటం సిగ్గుచేటు. 'ఇజ్రాయిల్ దురాక్రమణను వెంటనే ఆపాలి. పాలస్తీనాను స్వతంత్ర, సార్వభౌమ దేశంగా గుర్తించాలి' అని భారతదేశంలోని వామపక్ష పార్టీలు నిర్ద్వందంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారీ ఐలయ్య, చిన్నపాక లక్ష్మీ నారాయణ, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్ , ఖమ్మంపాటి శంకర్ ఆకారం నరేష్, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండంపల్లి సరోజ, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, ఆవుట రవీందర్, సలివొజు సైదాచారి, బొల్లు రవీందర్ మహబూబ్ అలీ,నోముల యాదయ్య, కిరణ్, వెంకట్ రెడ్డి, ప్రభు చారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ వార్త

# జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలి

**మంచి కంటి ధనుంజయ**



**చింతపల్లి జూన్ 19 ప్రభాత వార్త :** చింతపల్లి మండల కేంద్రంలో సాయి సన్నిధి ఆధ్వర్యంలో జూలై 2వ తేదీన నిర్వహించే జగన్నాథ రథ యాత్రను విజయవంతం చేయాలని సాయి సన్నిధి చైర్మన్ మంచి కంటి ధనుంజయ కోరారు.. గురువారం సాయి సన్నిధి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను యువతకు తెలియజేసి వారిని భాగస్వామ్యులను చేసే విధంగా యాత్ర కొనసాగుతుందన్నారు.భజన, కోలాట బృందాల సాంస్కృతిక ప్రదర్శనలు యాత్ర ముందు నిర్వహించనున్నట్లు తెలిపారు.యాత్ర మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రాజా రాజేశ్వరా స్వామి దేవాలయం నుండి సాయి సన్నిధి దేవాలయం వరకు కొనసాగుతుందన్నారు.అనంతరం అన్న ప్రసాదవితరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.అన్ని దేవాలయాల కమిటీ సభ్యులు,గ్రామ యువకులు, మహిళలు అధిక సంఖ్య పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశం లో ఇస్కాన్ టెంపుల్ సభ్యులు మనోజ్ ప్రభు, ఉత్తమ్, శ్రీశైలం కడారి, సాయి సన్నిధి కమిటీ సభ్యులు పుల్ల రెడ్డి,కోమిరి శెట్టి వెంకటయ్య,సముద్రాల నగేష్, వందనపు ఆంజనేయులు, గ్రామ పెద్దలుచెనమోని రాములు, శివర్ల రమేష్, సత్యనారాయణ, గోవింద్ యాదగిరి, బొడ్డు మహేష్, కుందేళ్ల శ్రీశైలం, పూరే కృష్ణయ్య, సుదర్శన్ జీ, రామ్ రెడ్డి,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబానికి ఎంపీ చామల పరామర్శ


*చిట్యాల రూరల్, జూన్ 19, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట్ల లక్ష్మారెడ్డి సతీమణి లీలాదేవి మృతి చెందింది. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లీలాదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె భర్త లక్ష్మారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎదుళ్ల అజిత్ రెడ్డి, నాయకులు ఏర్పుల నర్సింహ, గంట్ల రవీందర్ రెడ్డి, ఏర్పుల వెంకన్న, ఏర్పుల రవి, గుండెపూరి తిరుమలేష్, కొత్త సాయి తదితరులు ఉన్నారు.

## జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా లింగయ్య

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ నియోజకవర్గ జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ అధ్యక్షుడిగా నియోజకవర్గంలోని తాళ్లమల్కాపురంకు చెందిన పిల్లుట్ల లింగయ్యను నియమిస్తూ ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు పిల్లలమ ర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాలను ఏకం చేయడం ద్వారా రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు సాధిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో, మండలా ల్లో కమిటీలను ఏర్పాటు చేసి ఐక్యంగా పోరాటమార్గంలో పయనించి రాజ్యాంగబద్ధ హక్కులు, నిధులు సాధిస్తామన్నారు. నూతనంగా నియమించబడిన నియోజ కవర్గ అధ్యక్షుడు పిల్లుట్ల లింగయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు మల్లికార్జున్,ఇతర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షునిగా రంజిత్

*చిలుకూరు జూన్ 19 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల మండల గ్రామ నూతన శాఖలు నిర్మాణంలోని భాగంగా బుధవారం మండల కేంద్రంలో జేజే నగర్ కాలనీ లో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన గ్రామ కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుమల్లె పంగు సూరిబాబు మాదిగ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన గ్రామ అధ్యక్షులు కాంపాటి రంజిత్ కుమార్ మాదిగ ముదిగొండ బాలు మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై జా కృష్ణన్న పిలుపుమేరకు నిర్వహించే జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం విజయవంతం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ఆంజనేయులు మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి మాదిగ వార్త రిపోర్టర్ కాంపాటి గురవయ్య మాదిగ సూర్య రిపోర్టర్ మల్లె పంగు చిరంజీవి మాదిగ కందుకూరి వెంకటేశ్వర్లు మాదిగ బోయిల్లా పాపయ్య మాదిగ వీరయ్య మాదిగ వీరస్వామి మాదిగ కందుకూరి నాగేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం...

*చండూరు,19జూన్,ప్రభాతవార్త:*



జూన్ 21న అంతర్జాతీయంగా జరిగే యోగా దినోత్సవాన్ని ప్రజలందరూ జరుపుకోవాలని భారతీయ జనతాపార్టీ జిల్లా నాయకులు మాదగోని నాగార్జున కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంగా యోగాతో నిత్య ఆరోగ్యంతోపాటు మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, యోగా నిత్య జీవితంలో ఒక భాగం కావాలని కోరారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసులవారు యోగా అభ్యాసన చేయవచ్చన్నారు. తద్వారా అనేక శారీరక రుగ్మతలకు సమాధానం దొరుకుందని తెలిపారు.కుల మత వర్ణ రహితంగా ప్రతి ఒక్కరూ యోగా అభ్యసన చేసి జూన్21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ప్రపంచ దేశాలకు భారతీయులు ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు.మల్టీ స్పెషాలిటీహాస్పిటల్స్ లో ఆరోగ్యం ఉందనుకోవడం వట్టి భ్రమ మాత్రమేనని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,సనాతన భారతీయ సంప్రదాయ యోగా శాస్త్రంలో మనిషియొక్క జీవన విధానం లిఖించబడి ఉందని తెలిపారు.నేడు వాటన్నిటిని మూలకు పడేసి ఫాస్ట్ ఫుడ్‌లోకి అలవాటుపడి మన జీవితాన్ని అర్థాంతరంగా ముగిస్తున్నామని,ఇది మారాలని,యోగాభ్యాసన ద్వారా మన జీవితశైలిని మార్చుకోవచ్చని వారు తెలిపారు.

## భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 ప్రభాతవార్త*

భారతదేశానికి భావి భారత ప్రధానిగా రాబోయేది యువ నాయకుడు రాహుల్ గాంధీనే అని హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయ ఏఐసిసి మాజీ అధ్యక్షులు, అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేక్‌ను పార్టీ నాయకులందరు కలిసి కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భారత్ జోడో యాత్రతో దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్న నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల ఆశయ సాధనలో ముందుకు సాగుతున్న రాహుల్ గాంధీ దేశం గర్వించదగ్గ నేతగా, భవిష్యత్‌లో కాబోయే ప్రధానమంత్రిగా అభివర్ణించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంగరి వెంకటేశ్వరు్లు,అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్,సైదామేస్త్రీ,ముశం సత్యనారాయణ,వల్లపుదాసు కృష్ణగౌడ్, నర్సింగ్ వెంకటేశ్వర్లు,అజీజ్‌పాషా,మజీద్ మేస్త్రీ,సుబ్బరాజు,బచ్చు రామారావు, కోలపూడి యోహాన్, గూడెపు శ్రీను,జక్కుల మల్లయ్య, యల్లావుల వీరయ్య,గంజి శివ,పాశం కోటమ్మ,చప్పిడి సావిత్రి,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,బొడ్డు గోవిందరావు, లక్ష్మళ్ల నాగేశ్వరరావు,మేళ్లచెరువు ముక్కంటి,దాసరి పున్నయ్య,తెప్పని గురుమూర్తి,కుందూరు శ్రీనివాసరెడ్డి, కోల మట్టయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 ప్రభాతవార్త*

కేంద్రంలో ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశ అభివృద్ధి, సమైక్యత, సమగ్రత కోసం కృషి చేస్తున్న గొప్ప ఆదర్శవంతమైన నాయకుడు నరేంద్ర మోడీ అని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని బిజెపి పార్టీ కారా ్యలయంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ఉజ్వల యోజన, స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో వికసిత భారత్‌గా అభివృద్ధి చేస్తున్న గొప్ప పాలనాదక్షత కలిగిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో సైతం బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులుకంటు నాగరాజు,గు ండా గోపి,మేళ్లచెరువు లక్ష్మణ్,గుగులోతు రవినాయక్,బల్వంత్‌సింగ్,గుండా నాగరాజు,రంగనాథ్,ములకలపల్లి జగన్,ఉపేందర్,పులి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్లకు ఎంపిక



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణలో ఉన్న స్పోర్ట్స్ పాఠశాలలో ఎంపికల కోసం మండల స్థాయి సెలక్షన్ క్రీడలు గురువారం ఎంఈవో సైదానాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు. మండలం నుంచి 22 మంది విద్యార్థులు పోటీలో భాగంగా బ్యాటిల్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలో ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల హెచ్ఎం జాని,పీఈటిలు రవి,సుధీర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి,మైసయ్య, రవీందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి



*కోదాడ, జూన్ 19, ప్రభాతవార్త:*

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన దేశ ప్రజలందరికీ స్వర్ణ యుగమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని రామలక్ష్మీ ్మ పురం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాదారి పుల్లారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండా దిమ్మె ను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సంకల్ప సభలో ఆమె మాట్లాడారు. భాజపా ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజలందరికీ వివరించాలన్నారు. మోదీ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు, మండల సంకల్ప సభ ఇంచార్జ్ నూనె సులోచన, బిజెపి సీనియర్ నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్దన్, యరగాని కళావతి, భూమా శ్రీనివాస్, యరగాని రాధాకృష్ణ, జాబిశెట్టి పూర్ణయ్య, బీముడు, రవికుమార్ యాదవ్, లింగారెడ్డి, రవి, కాషయ్య, బంగారయ్య శెట్టి కిరణ్ గ్రామ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



*అనంతగిరి జూన్ 19 ప్రభాత వార్త:*

దేశంలోని సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర వారి గణనీయమైన సేవలు భావితరాలకు చాలా అవసరమని తెలిపారు.అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏదైతే హామీ ఇచ్చిందో 6 గారెంటీలు వాటిని అమలుపరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,డేగ కొండయ్య,ఈదుల కృష్ణయ్య,మట్టపల్లి రామకోటయ్య గౌడ్,బోడెపూడి సత్యనారాయణ,మట్టపల్లి నరేష్,ఎస్.కె రంజాన్,తుట్టంగి శ్రీను,చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

*మునగాల జూన్ 19 ప్రభాతవార్త*



పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని ముకుందాపురం వృద్ధ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కోదాడకు చెందిన యాద శ్రీను రాణి ల మనవడు నిహాన్స్ పుట్టినరోజు సందర్భంగా అనాథలకు ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సంతోష వేడుకల్లో అనాథలకు అన్నం పెట్టే విధంగా చూడాలన్నారు. అనాధశ్రమానికి తమ వంతుగా సహకారాన్ని కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు యాద. విజయ్ ప్రత్యూష వంగవీటి .గురుమూర్తి, పబ్బ. గీతాదేవి, లోకేష్, భరత్, శ్రీలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపి రాహుల్‌గాంధీ 55వ జన్మదిన వేడుకలు గురువారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లతో కలిసియువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ రాజీవ్‌భవన్‌లో కేక్‌కట్ చేసి పంపిణి చేశారు. అనంతరం పట్టణంలోని మైనార్టీ గురుకుల, బకాల్‌వాడ, బాలికల ఉన్నత పాఠశాలల



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు పట్టణంలోని ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ నాయకుడు రాహుల్ అశయాలకు యువత విద్యార్థులు బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, యువజన నియోజకవర్గ ఇంచార్జి అజారోద్దీన్, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, నాయకులు ఎండి సలీం, అబ్దుల్లా, పల్లీ, ఫర్వేజ్, ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యం

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త*



మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఈనెల 12 నుండి 17 వరకు నిర్వహించిన అమ్మవ ఁాట-అంగన్‌బాడి బాట కార్యక్ర మంతో సుమారు 812మంది పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరి నట్లు మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత తెలిపారు.గు రువారం స్థానికంగా అమె మాట్లాడుతూ3ఏళ్లు పూర్తయిన బాలికలు 279, బాలురు 587 మంది, 4ఏళ్లు పూర్తయిన బాలికలు 104, బాలలు 205 మంది చేరినట్లు తెలిపారు. 3ఏళ్లు పూర్తయిన 568 బాలికలు, 653 బాలురు మొత్తం 1221 మంది, 4ఏళ్లు పూర్తయిన 522 మంది బాలికలు 528 మంది బాలురు మొత్తం 1050 మంది అంగన్‌వాడీల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు జరుగుతున్నలబ్ధి గురించి ప్రచారం చేసి అంగన్‌వాడీలను బలోపేతం చేస్తామన్నారు.

## ప్రభుత్వ అదర్శ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

### -పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -అదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రంజిత

*మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వ అదర్శ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని అదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.రంజిత అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్, తుంగపహాడ్ గ్రామాల్లో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని,గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలు, విద్యా ప్రమాణాలను వివరించడంతో ఈ ఏడాది అడ్మిషన్లు గణనీయంగా పెంచనున్నట్లు



తెలిపారు. ఈ సందర్భంగా తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా సైదులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, గోపి, షమీం, జగన్, రవి, లింగరాజు, కోటయ్యయాదవ్, సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసర్ల కుటుంబాన్ని పరమార్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*చౌటుప్పల్, జూన్ 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి మామ కాసర్ల నర్సిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాసర్ల నివాసానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని, మృతికి గల కారణాలను నర్సిరెడ్డి కుమారుడైన కాసర్ల శ్రీనివాస్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నారబోయిన రవి, ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, యూత్ కాంగ్రెస్ నియొజవకర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, పస్తం గంగరాములు, దుబ్బాక ఆకాష్‌రెడ్డి తదితరులున్నారు.

## ఎంపీడీవో విజయ కుమారి దాతృత్వం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే లక్ష ్యంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా దాతల దాతృత్వ కార్యక్రమాలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగా మార్టూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల గణనీయ నమోదు పట్ల ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ తమ వంతుగా విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతినెల ట్యూటరును ఏర్పాటు చేసేందుకు తమవంతుగా రూ 5000/ల చొప్పున చెల్లించడంలో భాగంగా 10,000 రూపాయల అడ్వాన్ ను ఎంఈఓ రామావత్ రవి నాయక సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉన్నందుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షుతులైన అధ్యాపక బృందం ప్రత్యేక పర్యవేక్షణలో విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధతో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడంతోపాటు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం, పోషక విలువలతో కూడిన పౌష్టికాహారమైన మధ్యాహ్నం భోజనం పథకాన్ని అందిస్తుందన్నారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట



కార్యక్రమం ఆశించిన ఫలితాలు సాధించిందని, ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో నమోదులు పెరిగాయన్నారు. మండలంలో మూతబడిన పాఠశాలను పున: ప్రారంభించడంతోపాటు ప్రజా భాగస్వామ్యంతో కొన్ని గ్రామాలలో స్వచ్ఛందంగా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా పూర్వ ప్రాథమిక విద్య తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చేరడంతో పాటు, అన్ని తరగతుల్లో అన్ని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. అనంతరం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు ,దారం పండరి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఆప్త మిత్రులు


*ఎద్దవూర జూన్ 19 ప్రభాతవార్త*

పులిచెర్ల గ్రామానికి చెందిన షేక్ సయ్యద్ పాష ఈనెల 11 వ తారీకు అనారోగ్యంతో మరణించారు గురువారం పెద్దకర్మ సందర్భంగా తనతోపాటు పదవ తరగతి చదివిన స్నేహితులు విషయం తెలుసుకొని పులిచర్ల గ్రామానికి వచ్చి వారి కుటుంబానికి 51 వేల రూపాయలు ఆర్థిక సాయం అంద చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మిత్రులకి సాయం చేయడమే నిజమైన స్నేహం అన్నారు ఈ కార్యక్రమంలోమిత్రులు ఇరుమాది పాపిరెడ్డి ఇరుమాది గోవిందరెడ్డి హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్ తెర రజినీకాంత్ రెడ్డి అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి సురేందర్ రెడ్డియాదయ్య శ్రీను నడ్డిఆంజనేయులు సైదులు నల్గొండ మాజీ ఎంపీపీ రజిత రెడ్డి తదితరులు ఉన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

*జూన్ 19, ప్రభాతవార్త:*

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బిల్లు విడుదల చేయాలని కెవిపిఎస్ ఎస్ ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో మోతిలాల్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాల జిల్లా కార్యదర్శులు పాలడుగు నాగార్జున, ఖమ్మం పార్టీ శంకర్, మల్లం మహేష్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖ ల సహకారం తో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా దళిత విద్యార్థులు 19000, గిరిజన విద్యార్థులు 6000 విద్యార్థులు మొత్తం 25 వేల మంది చదువుకుంటున్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక 154 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయి దీనివలన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ చదువుకుంటున్న దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది బిల్లులు రాకపోవడంతో యజమాన్యాలు ఈ స్కీం పట్ల విద్యార్థులని చేర్చుకోవడం



ఆసక్తి చూపడం లేదన్నారు. నల్లగొండ జిల్లాలో సుమారు 7 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ప్రస్తుతం స్కూల్ యాజమాన్యం డబ్బులు కట్టండి ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత మీరే తీసుకోండి అంటూ పుస్తకాలు, బట్టలు ఇవ్వడం లేదన్నారు. ఈ సంవత్సరం నూతన అడ్మిషన్లు చేపట్టడం లేదని కావున ప్రభుత్వం వెంటనే బిల్లులను విడుదల చేయాలి. ఈ విద్యా సంవత్సరం నూతన అడ్మిషన్లు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, అయా సంఘాల నాయకులు బొల్లు రవీందర్ , గాదే నరసింహా, ఒంటెపాక కృష్ణ, కోరే రమేష్, ముస్కు రవీందర్ పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానం వెంటనే ఉపసంహరించుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 19, ప్రభాత వార్త :*

కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం నిర్ణయాన్ని ఉపసంహా రించుకోవాలని హుజూర్ నగర్ పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డి అన్నారు. గురువా రం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతి రేకిస్తూ పట్టణం లో ని పెన్షనర్ల కార్యా లయం ఎదుట కరపత్రాలతో పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు రాజ్యాంగ బద్ధం గా కల్పించిన పెన్షన్ విధానాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాల ను దెబ్బతీసే విధంగా కేంద్రం నూతన పెన్షన్ విధానాన్ని



తీసుకురావడం పట్ల తమ నిరసన పూర్తిస్థాయిలో తెలుపు తున్నామన్నారు. 2026 సంవత్సరం తరువాత ఉద్యోగ విరమణ చేసిన వారికి మాత్రమే పిఆర్సి, డిఏలు వర్తి స్తాయి అనటం తీవ్ర ఆక్షేపణీయం అన్నారు. రిటైర్ అయిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పిఆర్సి వర్తింప చేయడంతో పాటు డిఏ పెంపు అమలు చేయాల ని డిమాండ్ చేశారు. నూతన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్ల ఫెడరేష న్ ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టర్ల కార్యాలయాల ఎదుట ధర్నా జరుగు తుందని ఈ ధర్నాకు పెద్ద ఎత్తున పెన్షనర్లు తరలి రావాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో పెన్షనర్ల సం ఘం నాయకులు ఎం బి దేవదానం, ఎన్ రఘునాథ్ ,వేముల వెంకటేశ్వర్లు, పారుపల్లి చంద్రశేఖర్, ధర్మారి వెంక టేశ్వర్లు,ఎల్ సత్యనారాయణ, చెన్న సైదులు, నూకల విద్యా సాగర్, తాటి ప్రభాకర్ రెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు, ముక్క మధుసూదన్, పి ఎల్ ఎన్ రెడ్డి, ఎల్ వెంక టేశ్వర్లు, గురవయ్య, అల్వా ల చంద్రయ్య, అంజయ్య, డేవిడ్ తది తరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అద్భుత సాధనమే యోగ



*హుజూర్‌నగర్ రూరల్,జూన్19,ప్రభాతవార్త:*

యోగా శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించే ఒక ప్రాచీన సాధనమని ఆయుష్ యోగ శిక్షకులు రామాంజిరెడ్డి, యం. రామారావు లు అన్నారు.గురువారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం, యోగ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, నిద్రను మెరుగుపరచడం, ఏకాగ్రతను పెంచడంలో సహాయపడు తుందన్నారు. రోజు యోగా చేయడం ద్వారా రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని పెంచడం తో పాటు శ్వాసకోశ, శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా పఠన దినోత్సవం



*నేరేడుచర్ల జూన్ 19 ప్రభాతవార్త*

పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల లో గురువారంప్రపంచ పఠన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, విద్యార్థులను తేలికగాచదవడాన్ని ప్రోత్సహిస్తూ పాఠశాల గ్రంథాలయ పుస్తకాలనుప్రదర్శించి పఠనాసక్తి కలిగేవిధంగా వివిధ పుస్తకాలను పరిచయంచేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడంలో ఆసక్తి పెంపొందించుకోవాలని మానసికోల్లాసానికి జ్ఞానసముపార్జనకు పుస్తక పఠనం అత్యంత ఆవశ్యకమని అన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు నాగమణి అఫ్షామ్ భానుమతి జానయ్య వెంకటరెడ్డి బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.



*నేరేడుచర్ల జూన్ 19 ప్రభాతవార్త*

ప్రతి నిత్యం యోగ వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రముఖయోగా గురువు మెట్టు వేణుగోపాల్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం నేరేడుచర్ల లో ని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణలో యోగ శారీరక వ్యాయామం పై శిక్షణ ఇచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సమయం యోగా ధ్యానం కోసం కేటాయించి సంపూర్ణ ఆరోగ్యం కోసం సాధన చేయాలన్నారు. యోగ ఆసనాలపై సూచనలు అందిస్తూ శిక్షణ అందించారు. ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణంలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహిక యోగ ధ్యానం శారీరక వ్యాయామం కార్యక్రమం నిర్వహిస్తు న్నామని ఆసక్తిగల పుర ప్రముఖులు హాజరు కావలసిందిగా కోరారు.

## పంటల మార్పిడితో రైతులు అధిక దిగుబడులు

*నేలకొండపల్లి జూన్ 18 ప్రభాతవార్త :*

వ్యవసాయ భూములలో రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించి అధిక దిగుబడులను సాధించాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రవికుమార్ వెల్లడించారు. బుధవారం రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో పంట వ్యర్థాలను రైతులు తగలబెట్టడం వలన భూమి గుణాలను కోల్పోతుందున్నారు.

## వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం



*మేళ్లచెరువు జూన్ 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకీ సేవ ఉత్సవములు, హారతులు, పంచామృత అభిషేకములు, శ్రీదత్తాత్రేయ స్వామి వారికి స హస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగాజరిగాయి. ఈ కార ్యక్రమా లలో కొంకపాక శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుం జయశర్మ పాల్గొన్నారు.

## కందిబండలో నేడు శ్రీచెన్నకేశవస్వామి 16 రోజుల పండుగ, వ్రతములు

*మేళ్లచెరువు జూన్ 19 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవసా ్వమి ఆలయంలో ఈ నెల 20వ తేది శుక్రవారం 16 రోజుల పండుగ కార్య క్రమాలు, సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతములు, నూతన బొడ్రాయి వద్ద 16 రోజుల పండుగ పూజలు సాంప్రదాయంగా, శాస్త్రోక్తంగా నిర్వహిస్తామని గురువారం ఆర్చకులు తిరునగరు శ్రీనివాసాచార్యులు,కేశవాచార్యులు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి, అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.

## ఘనంగా బడిబాట ముగింపు కార్యక్రమాలు



*మేళ్లచెరువు జూన్ 19 ప్రభాతవార్త*

మండలంలోని 4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, 4 ప్రాథమికోన్నత పాఠశాలల్లో, 15 ప్రాథమిక పాఠశాలల్లో గురువారం బడిబాట ముగింపు కార్యక్రమాల సం దర్భంగా విదా ్యర్థులకు క్రీడా పోటీలు, స్కావెంజర్లకు సన్మానములు, నేడు చేరిన బాల బాలికలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఏకరూప దుస్తులు అంద జేశారు. క్రీడా పాఠశాలల ఎంపిక కార్యక్రమాలను నిర్వహించారు. గౌతంరెడ్డి, దేవాంత్‌రెడ్డి,మౌనీష్‌రెడ్డి 4వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే క్రీడల పాఠ శాలల ఎంపిక కార్యక్రమంలో పాల్గొనే అర్హత లభించింది. ఈ కార్య క్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గంప అనిల్‌కు మార్,షేక్ ఫాతిమాబేగం,భూక్య రాములునాయక్,పసుపులేటి హరిత, ఉల్లంగుంట్ల రామకోటేశ్వరరావు,కట్ట నాగేశ్వరరావు, నివాస్‌నాయక్,లకావత్ రమేష్,దేవరం శ్రీ ధర్,వేనేపల్లి నర్సి ంహారావు,ఆకుల కోటేశ్వరరావు, షమీనా,షేక్ షరీఫ్,బాణోతు మాన్‌సింగ్,గుగులోతు బాలయ్య,నాగెళ్ల నర్సి ంహారెడ్డి,బాడిశ పుల్లయ్య,బొర్రా వీరయ్య, గుండు వీరస్వామి,రేటోజు బ్రహ్మాచారి,సాలె

## భూ భారతి రెవెన్యూ సదస్సులో 1900 దరఖాస్తులు



*నేరేడుచర్ల జూన్10 ప్రభాతవార్త*

రైతుల సత్వర భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3 నుంచి 18 వరకు నేరేడుచర్ల మండలంలోని రెవిన్యూ గ్రామాల లో నిర్వహించిన భూ భారత రెవిన్యూ సదుస్సులో రైతుల వద్దనుండి1900 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సురిగి సైదులు తెలిపారు. సాదాబైనామ, సర్వే నెంబర్ల మిషింగ్స్ ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చాయని, అత్యధికంగా దిర్శించర్ల రెవెన్యూ పరిధిలో 461, అతి తక్కువగా జానల్ దిన్న పరిధిలో 13 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. బోడల్ దిన్న 15, యల్లారం 15, దాచారం 31, ఫత్తేపురం 109, మేడారం 140, చిల్లేపల్లి 105, కల్వలదిన్న 13, సోమారం 318, కల్లూరు 385, నేరేడుచర్ల 175 దరఖాస్తులు వివిద సమస్యలపైన వచ్చాయని వీటిని అగస్టు 14లోపు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం నుండిఆదేశాలు ఉన్నట్లు పేర్కొన్నారు

## విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలలు నడపాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వం నిర్దేశించిన విద్యాహక్కుచట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు నడపాలని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు అన్నారు. గురువారం సంఘం నా యకులతో కలిసి ప్రైవేట్ పాఠశాలలు నిబంధనల ప్రకారం నడపాలని, విద్యాహక్కు చట్టం అమలు చేయాలని పట్టణంలోని పలు పాఠశాలలను సందర్శిం చి ప్రిన్సిపాల్స్‌కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పేద, బడుగు, బల హీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదువులు కొనసాగిస్తున్నారని, 25 శాతం మందికి ప్రభుత ్వ నిబంధనల ప్రకారం ఉచిత విద్య అందించా లని కోరారు. అన్ని పాఠశాలల్లో యూనిఫాం, టైలు, బూట్లు, ఐడి కార్డుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేయ డంతోపాటు పాఠశాలల్లోనే నిబంధనలకు విరుద్ధం గా పాఠ్య, నోటు పుస్తకాలు అధిక ధరలకు అమ్మడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల నరేష్,రామాల అనిల్,నకినబోయిన శంకర్,గొబ్బి రాము,జడ రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయాలి

*తుర్కపల్లి ,జూన్ 19 ప్రభాతవార్త*

రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చెయ్యాలని రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా వికసిత్ భారత్ అమృతకాలం రచ్చబండ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందున నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక లక్ష ఇండ్లను తెలంగాణకు కేంద్రం మంజూరు చేసిందని ఒక్కొక్క ఇంటికి రెండు లక్షల 75 వేలు కేటాయించిందని, వాటినే తెలంగాణ కాంగ్రెస్



ప్రభుత్వం వాళ్ల ఇచ్చినట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా వారి కార్యకర్తలకే ఇస్తున్నారని రాష్ట్రంలో అసలైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనుల కోసం ప్రధాని దేశంలో సుపరిపాలన ఆర్థిక సంస్కరణలు విద్యారంగా అభివృద్ధి డిజిటల్ ఇండియా గిరిజన అత్యున్నత కోసం అనేక పథకాలు దేశంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని అన్నారు .పేద వర్గాలకు ఇండ్లు పసల్ బీమా యోజన పీఎం కిసాన్ యోజన, సమ్మక్క సారల గిరిజన యూనివర్సిటీ, ఉజ్వల 14 15 ఫైనాన్స్ ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ బానోతు నరేందర్ నాయక్, గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,చిరిగే శ్రీనివాస్, తార్య నాయక్, మాలోతు వినోద్ నాయక్, బానోతు శత్రు నాయక్ ,మాలోతుర రమేష్ నాయక్ ,రాము నాయక్ పాల్గొన్నారు

# పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం: పొంగులేటి

*తుర్కపల్లి, భువనగిరి రూరల్ జూన్ 19 ప్రభాతవార్త*

పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చాలనే ఆశయంతో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణి చేశారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ఆశయంతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు. వాసాలమర్రిలో మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి పత్రం , ఒక లక్ష రూపాయల చెక్కును మంత్రి అందజేశారు. ఆనాటి పాలనలో వాసాలమర్రిని అభివృద్ధి చేస్తామని చెప్పి చేయలేక పోయిన అభివృద్ధి పనులను ఇందిరమ్మ హయాంలో పూర్తి చేస్తామన్నారు. ప్రతి పేదవారు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పము తో ప్రభుత్వం ప్రతి పేదవానికి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు 40 శాతం,



ఆడపిల్లలకు కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి 4 విడతలుగా మొదటిగా పునాది వేయడంతో లక్ష రూపాయలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, స్లాబ్ లెవల్ కట్టడం లోపే మరో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని, స్లాబ్ వేయడంతోనే రెండు లక్షలు జమ చేయడం జరుగుతుందని, ఇల్లు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల వరకు ప్రతి లబ్ధిదారులకు విడతల వారీగా ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి రైతుకు న్యాయం చేయాలనే ఆలోచనలతో కొత్త చట్టం భూభారతి 2025 ద్వారా ప్రతి పేద వారి భూ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. మండలాలలో సర్వేయర్లు తక్కువ ఉన్నందున ప్రభుత్వం ఒక పటిష్టమైన వ్యవస్థ చేయాలనే ఆలోచనలతో సర్వేయర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

పేదవారికి ఏ ఆపద వచ్చిన ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయడం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు.అనంతరం మంత్రి భువనగిరి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు.ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో ఇండ్లు లేని అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వానాకాలం పంట సాగు కింద రైతు భరోసా కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు ప్రజలకు ఒక గొప్ప వరంగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు.కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ బండు శోభారాణి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చైతన్య మహేందర్ రెడ్డి, రేఖ బాబురావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి డిసిపి అక్షాన్స్ యాదవ్, తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*రాజాపేట, జూన్ 19 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ వ వద్ద గురువారం కాంగ్రెస్ నేత, పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిపారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసి బాణాసంచా కాల్చారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలను గుర్తుచేసి కొనియాడారు. భావి భారత ప్రధానిగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాతే ఇందిరమ్మ కన్న కలలు, గరీభీ హఠావో జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిల్వేరు బాలరాజు గౌడ్, మడోత్ విఠల్ నాయక్, ఆలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, మీడియా ఇంచార్జ్ ఇంజ నరేష్,



ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, రేగు సిద్ధులు, బల్ల యాదేశ్, నమిల కేదారి గౌడ్, కుర్రారం పాండవుల బసవరాజు గౌడ్,కళ్లెం పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 22న సిపిఐ మండల మహాసభ

*రాజపేట జూన్ 19 ప్రభాతవార్త*

మండలం సిపిఐ 13 మహాసభ ఈనెల 22వ తేదీ బేగంపేట పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు. గురువారం కరపత్రం ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, వక్తలుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య ,చిగుళ్ల లింగం ,ఇంజ హేమలత , మూల హరినాథ్, ఇతర జిల్లా మండల గ్రామ శాఖల బాధ్యులు పాల్గొంటారని చెప్పారు.మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాసుపత్రిని 50 పడకలకు పెంచాలని, గంధమల్ల రిజర్వాయర్ను 5 టీఎంసీలుగా పెంచి ఆలేరు నియోజకవర్గ రైతాంగానికి నీరు అందించాలన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## ఎన్. ఎఫ్. బి. ఎస్. పథకానికి వితంతువులు దరఖాస్తు చేసుకోవాలి

*: రాజాపేట, జూన్ 19 ప్రభాతవార్త*

నైషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం పథకానికి వితంతువులు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 2017 సంవత్సరం తర్వాత భర్త చనిపోయిన వితంతువులకు ప్రభుత్వం రూ.20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని, దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్, బ్యాంకు పాస్ బుక్, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, కులం సర్టిఫికెట్, దరఖాస్తుదారుని ఫోటోను జతపరిచి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



*తుర్కపల్లి, జూన్ 19 ప్రభాతవార్త*

ప్తభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ,ఇందిరమ్మ ఇళ్లలో ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి ప్రభుత్వాధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. గ్యాస్ సబ్సిడీ ఇప్పటివరకు ఇవ్వడం లేదని మహిళలకు 2500 ఇస్తానన్నారు ఇప్పటివరకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజానాట్యమండలి మండల కన్వినింగ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు హాజరయ్యారు .ప్రజానాట్యమండలి మండల కన్వీనర్ గా మంత్రి నరసింహులు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, దార్ల దుర్గయ్య, దొనకొండ రాజు, ఎరుకల అజయ్ కుమార్, జేరిపోతుల కర్ణాకర్, మధు, కొండం నరసింహులు, పోతరాజు గణేష్, ఎం సాయిలు పాల్గొన్నారు

## యోగాతో ఏకాగ్రత పెరుగుతుంది

*ఆలేరు జూన్ 19 ప్రభాతవార్త*

యోగాతో ఏకాగ్రత పెరుగుతుందని వివేకానంద యోగా శిక్షకులు బండి రాజుల శంకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని,గురువారం పట్టణంలోని కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్లో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ డే 83 మంది అభ్యాసకులు పాల్గొన్నారు అని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు దాతలు ముందుకు రావాలి

*రాజాపేట, జూన్ 19 ప్రభాతవా ర్త*

ప్రభుత్వ పాఠశాలలకు దాతలు ముందుకు రావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల లక్ష్యసాధన కోసం భాగస్వామ్యం కావాలని మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు గురువారం రాజాపేట మండలం పాముకుంట ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.పాముకుంట గ్రా్నమలోని గ్రామ పెద్దలైన జన్నెపల్లి చంద్రా రెడ్డి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 15 వేల రూపాయల విలువ గల కంప్యూటరును గురువారం బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ హాజరై దాత కి కృతజ్ఞతాభినందనలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మీ ్ర, బాలరాజు, ఎడ్ల నరేష్ రెడ్డి , నవీన్, అశోక్, మహేందర్,గ్రామ పెద్దలు బాలస్వామి, కుమారస్వామి, గణేష్, నరేష్ లు

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

తుంగతుర్తి . జూన్ 19.(ప్రభాతవార్త:

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ కృషి అభినందనీయమని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రాజిరెడ్డి గురువారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లాస్థాయిలో ఉత్తమ పాఠశాల గా ఎంపిక కావడం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చేలా విద్యార్థులను పాఠశాల దశ నుంచే విద్యార్థులను మంచి విద్యాబోధనతో బావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇక్కడ ఉపాధ్యాయుల కృషి దాతల సహకారం అభినందనీయమని అన్నారు. ఈ పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడానికి ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తుంది కాబట్టి పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి స్థానికుల సహాయ సహకారాలు మరవలేని అన్నారు. ఇక్కడి గ్రామీణ పేద బిడ్డలను విజయం వైపు నడిపించే స్థాయి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గానుగబండ మాజీ సర్పంచి నల్లు. రామచంద్రారెడ్డి ,వెంపటి మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్వాల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, సహదేవ్, కొండగడుపుల యాకయ్య, రవికుమార్, రాజన్న, రాజు, నవీన్ ప్రసాద్, రవికుమార్ బాబు, సునీత, ఇంతియాజ్, మధుకర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

తుంగతుర్తి . జూన్ 19. (ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదనీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉందని ఆది పోగొట్టుకోవాలనే ఆలోచన తోనే వానకాలం రైతు భరోసా ఇచ్చి స్థానిక ఎన్నికల కు పోవాలనే ప్రభుత్వం ఆలోచన. కాని ప్రజలు అందుకు సిద్ధంగా లేరనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళ పెట్టి ఓట్లు దండుకోవాలనుకుంటే ప్రజలకిచ్చిన వాగ్దానాలు మహాలక్ష్మి ౹ 2500, కల్యాణ లక్ష్మి ౹ తులం బంగారం. 4000ఆసరా పెన్షన్. 6000వికలాంగుల పెన్షన్. యాసంగిలో నాలుగు ఎకరాల పైబడిన రైతులకు రైతు భరోసా. ఎంతో ఆర్భాటం గా ప్రకటన చేసిన రాజీవ్ యువ వికాసం ఏదని ప్రజలు ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. అన్ని



గ్రామాల్లో మన బి ఆర్ ఎస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలని. బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. నియోజక వర్గం లో కాని మండలం లో కాని ఎక్కడ కూడా మన ప్రభుత్వం లో మంజూరి ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలే తప్ప నూతనంగా ఏ ఒక్క కార్యక్రమంతః కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టలేదని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ నాయకులు గుండ గాని రాములు గౌడ్, చింతకుంట్ల మనోజ్ ,గోపగాని శ్రీనివాస్ ,శంకర్ నాయక్ ,భూక్యా శ్రీను , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నటున్న ప్రజా ప్రభుత్వం

తిరుమలగిరి జూన్ 19 ప్రభాతవార్త.

రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రధాని నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నాగార్జునసాగర్ శ్రీశైలం జూరాల మూసి ప్రాజెక్టులు నిర్మించారని అవి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం



ప్రాజెక్టు కూలిందని కమిషన్ల కోసమే కాళేశ్వరం కట్టారని విమర్శించారు. ఉద్యమ నాయకులను విస్మరించినందుకే బిఆర్ఎస్ పార్టీ తాము తీడుకున్న బొందల వాళ్లే పడ్డారని, కాళేశ్వరం ఫోన్ టాపింగ్ కేసుల నుండి వారిని ఎవరు కాపాడలేరని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల కోసం ప్రతినిత్యం పనిచేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు నేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నాని కృష్ణ,సుధాకర్, వంశి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులందరికీ అభిషేక జల సంప్రోక్షణ, హారతి ఏర్పాట్లు చేయాలి

## యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో వెంకట్రావు

భువనగిరి, జూన్ 19 ప్రభాతవా





్రయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౹ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులందరూ ఆలయంలో అభిషేక జల సంరక్షణ హారతి ఏర్పాటు చేయాలని ఆలయ ఈవో, ఐఏఎస్ అధికారి వెంకట్రావు తెలిపారు. గురువారం కొండపైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన అర్చకులు, శాఖాధిపతులు, ఇంజనీరింగ్ అధికారులు, భద్రత అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో వెంకట్రావు పలు తీర్మానాలు చేసి వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ప్రోటోకాల్ దర్శనం వారందరూ టికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. నిత్యం శ్రీ స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య అధికం అవుతుండడంతో ముఖ్యంగా శని, ఆదివారాల్లో 65 వేల నుండి లక్షకు పైగా భక్తులు దర్శనార్థం వస్తున్నారని, త్వరితగతిన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా దర్శన సదుపాయం కల్పించేందుకు పలు సూచనలు ఇచ్చారు. దేవస్థాన భద్రతకు సంబంధించి పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసే అంకితభావంతో విధులు నిర్వర్తించాల్సిందిగా ఎస్పీఎఫ్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. అంతరాళంలో శ్రీ స్వామివారి దర్శనంకు వెళ్లే భక్తులు తప్పకుండా సాంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు మరింత భక్తి భావం పెంపొందేలా పరిసర ప్రాంతాలలో ప్రత్యేక బోర్డులు, పెయింటింగ్ ఏర్పాటు చేయాలని శ్లోకాలు వాటి అర్థాలు వివరిస్తూ ఆధ్యాత్మిక భావం మరింత పెంపొందించాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం చేపట్టాల్సిన పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డీఈఓ దోర్బల భాస్కర శర్మ, తదితరులు పాల్గొన్నారు.




## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సేవా సప్తాహం

చౌటుప్పల్, జూన్ 19 ప్రభాతవార్త



విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ చౌటుప్పల్ ప్రకండ ఆధ్వర్యంలో సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా గురువారం బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ గోగు రవి ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వృక్ష సంపదను కాపాడాలని, విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంతోష్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఊదరి శ్యామ్‌సుందర్, పాక చిరంజీవి, తుర్పునూరి నరసింహ, చెవ్వగోని మహేష్, రవి, వివేక్, యువరాజు, హేమంత్, ఉదయ్, అఖిల్, నరేష్, భజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే ముట్టడిస్తాం శివసేన

చౌటుప్పల్, జూన్ 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ ప్రాంతంలోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తామని శివసేన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాతరాజు వెంకటేష్, పూస శ్రీనివాస్‌లు హెచ్చరించారు. చౌటుప్పల్‌లో గురువారం శివసేన జిల్లా కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత నీళ్లు, నిధులు, నియామకాల్లో స్థానికుల వాటా దక్కడం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను స్థానిక యువతకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రముఖ్ శివ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వినోదుల నర్సింహారావు, జిల్లా నాయకులు ఏర్వ వెంకటయ్య, తత్తరి ఆషిష్ తదితరులున్నారు.

## అడవిమల్లెల లో అమ్మ మాట అంగనవాడి బాట..

ఎంబల్లి,(ప్రభాతవార్త జూన్ 17

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని లంకపల్లి సర్కిల్ సూపర్వైజర్ అనురాధ సమక్షంలో ప్రాజెక్ట్ అధికారిణి జ్యోతి ఆధ్వర్యంలో పెనుబల్లి మండల పరిధిలోని అడవిమల్లెల లో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు

# సమస్యల పరిష్కారమే భూభారతి లక్ష్యం

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 19*

రైతుల భూ సమస్యల పరిష్కారమే భారతి చట్టం లక్ష ్యమని తహసిల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. గురువారం మండలంలోని ముప్పారం రైతు వేదికలో రెవిన్యూ సదస్సుకు హాజరై ఆయన మాట్లాడారు రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తుందని తెలిపారు. ఆ సమస్యల పరిష్కారం కోసం దాదాపు రైతులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి దాదాపు 375 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్



అల్లంపల్లి మైసయ్య, కోట్ల సైదయ్య, చరక శ్రీను, అల్లంపల్లి ప్రసాద్, ఆర్ ఐ సందీప్, రాజిరెడ్డి, అనిల్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 11ఏళ్లుగా దేశంలో సుస్థిర పాలన

*మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు*

పరకాల జూన్ 19 (ప్రభాత వార్త)గత 11 ఏళ్లుగా దేశంలో సుస్థిర పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు.గురువారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఆపరేషన్ సిందూర్‌తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోదీ చూపించారన్నారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బీజేపి ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం దేశ సేవ, సుపరిపాలన, పేద ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా పని చేస్తుందన్నారు. . రక్షణ పరంగా ప్రపంచంలోనే భారత్ ధీటైన శక్తిగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆర్ పి. జయంత్ లాల్, ఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కూతురు రాజు, రూరల్ మండల అధ్యక్షుడు కాసాగాని రాజకుమార్, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్,మార్త రాజభద్రయ్య ,బెజ్జంకి పూర్ణ చారి, ఎర్ర రామన్న, మేకల రాజా వీరు, దార్ననారయణదాస్, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి, బండి రవి,కొమ్మిడి మహేందర్రెడ్డి, మాజీ సర్పంచ్ శివకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద, బాసని హేమలత, ఆర్ పి సంగీత పాలకుర్తి ప్రతాప్, ముత్యాల దేవేందర్, జి నర్సయ్య, దయ్యాల దేవరాజ్, బాలాజీ మురళీకృష్ణ, పుట్ట రవీందర్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, పల్లె బోయిన భద్రయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూర వెంకటేశ్వర్లు, సంఘ నరేష్, కాలువల గోపీనాథ్, కోడల లింగమూర్తి,,గాజర్ల సదానందం జనగాని రాజు, మంతెన సంతోష్, భాస్కర్ బాబు యాదవ్, బిక్షపతి బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.




# ఇంజన్ బాయి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

*డిండి, జూన్ 19, ప్రభాతవాడ్డిండి*

మండల కేంద్రంలోని అంగడి బజార్ లో ఉన్న ఇంజన్ బావి కి సంబంధించిన గ్రామ కంఠభూమిలో అధికారులు గురువారం రోజున హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. సంవత్సరాల తరబడి పట్టణ వాసులకు మంచినీటిని అందించిన ఇంజన్ బావిని కొందరు ఆక్రమించాలని చూశారని, గ్రామస్తులు నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ విచారణ చేయాల్సిందిగా ఆదేశించారు. విచారణ చేపట్టిన డిఎల్పిఓ శంకర్ నాయక్ ఇంజన్ బావికి హద్దులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయమని అధికారులను గురువారం రోజున గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.



# విద్య వైద్యం ఉచితంగా అందించాలి

*పాలడుగు కట్టంగూర్, జూన్ 19, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనవసరమైన పథకాలలను రద్దు పరచండి ఉచితంగా విద్య వైద్యం అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. ఈ మేరకు గురువారం కట్టంగూరు మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంక్షేమ పథకాలు మారుతున్నా యని, పేదల్లో బతుకుల్లో మాత్రం ఏమాత్రం మార్పు రాలేదన్నారు. సంక్షేమ పథకాలకు తీవ్రమైన నిధుల కొరత ఉన్నదని గత నాలుగు సంవత్సరాలుగా ఏ ఒక్క సంక్షేమ పథకం ముందుకు సాగలేదని తెలిపారు. దళితులు గిరిజనులకు సంబంధించిన కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని తెలిపారు. ఇండస్ట్రియల్ ద్వారా రావలసిన సబ్సిడీలు గత మూడు ఏళ్లుగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటానికి కెవిపిఎస్ సన్నద్ధమవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 22 ఆదివారం 23 సోమవారం రెండు రోజులు కుల వివక్ష,



అంటరాని తనం, ప్రభుత్వ విధానాలు, కులం మతం ప్రభావాలు ప్రతిఘటన పద్ధతులు, ప్రజల స్థితిగతులపై రాజకీయ శిక్షణా తరగతులు కట్టంగూరు మండల కేంద్రం వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 33 మండలాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ, కట్టంగూరు మండల కార్యదర్శి చిలుముల రామస్వామి, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, రాజేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య విద్యామందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం

*చిట్యాల రూరల్, జూన్ 19, ప్రభాతవార్త*

:చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో నూతనంగా చేరిన నర్సరీ విద్యార్థులకు గురువారం ఆ పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ పూజారి బోగ మహేష్ పంతులు వేదమంత్రోచ్చరణల మధ్య సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ విద్యార్థులకు పలకలు, బలపాలు అందజేసి ఉపాధ్యాయినీలతో కలిసి చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి, అక్షరాలు దిద్దించారు. చిన్నారుల చేతులతో తొలి అక్షరాలు రాసిన దృశ్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు బొడిగె రాణి, రుద్రాపురం లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు






# లాల్ బహదూర్ కళాశాల అధ్యపకుడు సుధాకర్ కు డాక్టరేట్

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూన్ 19:*

స్థానిక లాల్ బహదూర్ కళాశాల భౌతికశాస్త్ర విభాగంలో పనిచేస్తున్న కొత్తపల్లి సుధాకర్ కు ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో ప్రొఫెసర్ సీ హెచ్. శ్రీనివాస్ పర్యవేక్షణలో " ప్రిపరేషన్ అండ్ క్యారెక్టెరిసషన్ ఆఫ్ పాలి ఈతీలీన్ ఆక్సైడ్ మెట్రిక్స్ బేస్డ్ నానో కంపోస ట్స్"అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంధానికి ఫిజిక్స్ విభాగం ఉస్మానీయ యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రదానం చేసారు.ఈ సందర్భంగా లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర విభాగాల అధ్యాపకులు , అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

# పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించడం పట్ల హర్షం

*పరకాల జూన్ 19 (ప్రభాత వార్త)*

విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు కంకణం కట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి బడుగు బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు ఎన్ఎస్ యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్ హర్షంఒక ప్రకటనలో వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణగా మారుస్తామని ఆనాడు ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఏనాడు కూడా పేద విద్యార్థుల పక్షాన ఆలోచించలేదని, నేడు సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ ఇద్దరు కూడా బడుగు బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కంకణం బద్దులై ఉన్నారన్నారు. నాడు పిల్లలకు ఆహారం, కిట్స్ కూడా పంపిణీ చేయలేని ప్రభుత్వం, నేడు ప్రజా పాలనలో భాగంగా సీఎం పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించారన్నారు. అదే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారికి సన్నబియ్యం, కిట్స్, బుక్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారని, పాఠశాల విద్యార్థుల తరపున ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు.

# భూ భారతి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి.

*శాయంపేట, జూన్ 19, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు క్రాంతి కుమార్,సుమన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం దరఖాస్తు స్వీకరణ గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేద సన్నకారి రైతులు ఎన్నో ఏండ్లుగా వాళ్లకు ఉన్న భూములు కాస్తు చేసుకుంటూ జీవిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన పేద రైతులకు మాత్రం పట్టాలు ఇవ్వలేదని వెల్లడించారు.కొందరూ రైతులు దరఖాస్తులు ఎలా చేసుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఇంకో వారం రోజులు దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారేపల్లి విజయ్ కుమార్,కిరణ్,భాను తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

*భువనగిరి, జూన్ 19 ప్రభాతవార్త.*

ప్రధాన దేవాలయాల ఉద్యోగుల హెల్త్ కార్డు పిఆర్సి అనుమతించి రాబోయే ప్రభుత్వ జీవో లలో ప్రత్యేకంగా రూపొందించాలని సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీష్ కోరారు. గురువారం యాదగిరిగుట్టలో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల సిబ్బంది సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవో 888ను దేవాలయాలలో ఉన్న పోస్టులకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సవరణ చేయాలని జీవో 261ని సవరించాలన్నారు. పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులను మానవతా దృక్పథంతో వారి మాతృ సంస్థలకు బదిలీ, డిప్యుటేషన్ చేయాలన్నారు. ప్రధాన దేవాలయాల్లో పని భారం తగ్గించేందుకు అవసరం మేరకు క్యాడర్ స్ట్రెంత్ ను అనుమతిస్తూ క్యాడర్ స్ట్రెంత్ లో ఖాళీగా ఉన్న పోస్టులను రెగ్యులర్ పద్ధతిన నియామకాలు చేయాలన్నారు. గత కొంత కాలం నుండి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కాక ఉద్యోగులు అనేక ఇబ్బందులు



పడుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ని కలసి విన్నవించుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముజీబ్, జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల అధ్యక్షులు భద్రాచలం శ్రీనివాసరెడ్డి, వేములవాడ కూరగాయల శ్రీనువాస్, బాసర సుదర్శన్ గౌడ్, కొమురవెల్లి ప్రధానార్చకులు మల్లికార్జున శర్మ, జూషెట్టి కృష్ణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురుకి శాలువలతో సత్కరించి శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# రెవెన్యూ సదస్సులో వడాయిగూడెం రైతుల నిరసనలు

*భువనగిరి రూరల్ జూన్ 19 ప్రభాతవార్త :*



భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లలో భాగంగా గురువారం భువనగిరి మండల పరిధిలోని రాయగిరిలో నిర్వహించిన సదస్సులో ఒడాయిగూడెం లోని 518 సర్వే నెంబర్ లో సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు నిరసన చేపట్టారు. భూ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ఏండ్ల తరబడి తిరుగుతూ వినతి పత్రాలు సమర్పించామని అయినప్పటికీ రెవెన్యూ సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోవడంతో రైతు భరోసా రావడం లేదని రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ అంజిరెడ్డి జోక్యం చేసుకుని 518 సర్వేనెంబర్ లోని భూ సమస్య తమ పరిధిలో లేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ జూన్ 19 ప్రభాతవార్త:*

జూలై 09 న కార్మిక వ్యతిరేక చట్టాలపై నిర్వహిస్తున్న దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తు కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టా3లను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని, మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని ఎద్దేవా చేశారు. కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 09 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా ,గొరిగే సోములు ,జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ , తుర్కపల్లి సురేందర్ , జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ , బత్తుల దాసు , పోతరాజు జహంగీర్ , మొరిగాడి రమేష్ , దేవేందర్ రెడ్డి ,రాధారపు మల్లేష్ , నాయకులు తూటి వెంకటేష్ , వడ్డేపల్లి యాదగిరి , మునీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన నాయకులు

**. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు.**

*తిరుమలగిరి జూన్ 19 ప్రభాతవార్త.*

దేశం కోసం నెహ్రూ ఇందిరా, రాజీవ్ గాంధీ వంటి నాయకులు త్యాగం చేశారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందులు సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొట్టమొదటి ప్రధాని . నెహ్రూ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఇందిరా గాంధీ గరీబి హటావో నినాదంతో పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ కోసం కృషిచేసి దేశం కోసం ప్రాణం త్యాగం చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారని తెలిపారు. వారి వారసులు రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకులుగా పార్లమెంటులో మోడీ సర్కారును సమస్యలపై నిలదీస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి. రాహుల్ గాంధీ అడుగుజాడల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశానని చెప్పారు. టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, సోమేష్, దానయ్య, వంశీ, నాయిని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*. అడ్డగూడూరు, జూన్ 19 ప్రభాత వార్త:*

పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు లోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మి ్మ మరియు షాది ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 92 మందికి 92,10,672 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం కొరకు రైతు వేదిక పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే తహసిల్దార్ కార్యాలయం భవన నిర్మాణం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు



పంపిణీ చేశారు, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు , ఎంపీడీవో శంకరయ్య, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ విమల, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సి రెడ్డి, ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యా సాగర్, చిత్తలూరు సోమన్న, గుండిగ జోసఫ్, బాలెంల సైదులు, కేసారపు శ్రీనివాస్ రెడ్డి, కన్నెబోయిన లింగమల్లు, మంటిపల్లి గంగయ్య, మేకల పవన్, మందుల సోమన్న, మహిళలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సేవలు అభినందనీయం

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలనంది చే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల వైద్యాధికారి డాక్టర్ సంజయ్ అన్నారు. మండలంలోని చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన అందే శ్రీనివాస్ తన తండ్రి అందే సత్యమయ్య జ్ఞాపకార్థం సుమారు రూ 26,000/ విలువ కలిగిన అడ్జస్ట్మెంట్ బెడ్, ఎయిర్ పరు పు, టూ ఇన్ వన్ వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. దాత శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, సూపర్ వై జర్ కమలమ్మ, నర్సింగ్ ఆఫీసర్ హైమావతి, సిబ్బంది పుట్ట గోపాల్ రెడ్డి, లెల్లెందుల నళి నీకాంత్ తదితరులున్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*.సూర్యాపేట జూన్ 19 ప్రభాతవార్త:*

దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం (రెడ్ హౌస్) లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్అలీ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి గారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం



నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తుందిన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*నూతనకల్.. జూన్ 19 ప్రభాత వార్త.*

.. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డు పసుల అశోక్ యాదవ్ కొమ్ము జోహార్ కోరుకొప్పుల నగేష్ గౌడ్ రామడుగు నవీన్ బొడ్డుపల్లి అంజయ్య రాజ బహుదూర్ రెడ్డి ఇరుగు కిరణ్ రామ్ కిషన్ రావు చురుకండి చంద్రారెడ్డి బయ్య గంగయ్య దేవేందర్ శ్రీధర్ కొరివి గంగయ్య బొల్లెదు నాగయ్య మూడు మోహన్ నాయక్ కందుకూరి శ్రీకాంత్ బోల్క సైదులు మరికంటి వెంకటేష్ హరీష్ పాల్గొన్నారు



# ప్రతి భూభారతి సమస్య ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలి

భువనగిరి ,జూన్ 19 (ప్రభాతవార్త):

అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.గురువారం మినీ మీటింగ్ హాల్ లో రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని మండలాల తాసిల్దార్లతో రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ,వాటిలో ఎన్ని పరిష్కరించారని మండలాల వారిగా సమీక్షిస్తూ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి తద్వారా నోటీసులు జారీ చేయాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూ సంబంధిత సమస్యల మార్పులు చేర్పులు తదితర భూ సమస్యలు పరిష్కరించుట కొరకు పాత ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సంబంధిత పూర్తి రికార్డుల



ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగియున్నందున క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలన్నారు.సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, అన్ని మండలాల తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

డిండి, జూన్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 సంవత్సరాల పరిపాలనలో భారత దేశం అభివృద్ధి,సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ డిండి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సింకారు సైదా అధ్యక్షతన మండల సంకల్ప సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలూ నాయక్ హాజరై మాట్లాడుతూ మోదీ సుపరిపాలనలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆర్థిక వ్యవస్థలో నాల్గవ స్థానంలో నిలిపాడని రెండవ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ,దేశ రక్షణ విషయంలో ఇతర దేశాల జోక్యం లేకుండా సొంతంగా దేశాన్ని కాపాడుతు న్నాడు. 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ,ముఖ్యంగా చట్ట సభలలో మహిళలకు 33 శాతం కల్పించారని, నిరు పేదలకు ఉచిత సన్న బియ్యం ఇస్తున్న మోదీ గురించి బీజేపీ గురించి ఇంటి ఇంటికి ప్రచారం చేయాలని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్



రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ. ఎలకుర్తి జైపాల్, ఎలకుర్తి రమేష్. మాజీ ఎంపీటీసీ ఏ.టీ. రాధిక, కందుకూరు మాజీ సర్పంచ్ వానం మోనిక, జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్, మేళ్ల సాయి, గాయల రాఘవేంద్ర, అమృత్, సాయి గౌడ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌమ్య విద్యామందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం

చిట్యాల రూరల్, జూన్ 19, ప్రభాతవార్త

:చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో నూతనంగా చేరిన నర్సరీ విద్యార్థులకు గురువారం ఆ పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ పూజారి బోగ మహేష్ పంతులు వేదమంత్రోచ్ఛరణల మధ్య సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ విద్యార్థులకు పలకలు, బలపాలు అందజేసి ఉపాధ్యాయినీలతో కలిసి చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి, అక్షరాలు దిద్దించారు. చిన్నారుల చేతులతో తొలి అక్షరాలు రాసిన దృశ్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు బొడిగె రాణి, రుద్రాపురం లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, విజయలక్ష్మి పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

సూర్యాపేట టౌన్, జూన్,19, ప్రభాతవార్త

:ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు గోల్డెన్ బాయ్స్ ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి లక్ష రూపాయలు, రెండవ ర్యాంక్ సాధించి న విద్యార్థికి 50,000/ మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 20000/ రూపాయల నగదు బహుమతి ప్రధానం చేసిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నోట్ బుక్స్ యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజనము సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అత్యంత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో భోధన అందిస్తున్నారని కాబట్టి పేదలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు... ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అన్ని రకాల సౌకర్యాలను పొందాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. 2024 25 సంవత్సరంలో సూర్యాపేట జెడ్ పి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరిక్షలలో అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బాయ్స్ సభ్యులు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ గోలి పద్మ పాల్గొన్నారు. పాఠశాలలో హింది ఉపాధ్యాయులుగా పనిచేసిన సుగుణ జ్ఞాపకార్థం వారి కుమారులు సంతోష్ ,సహకార్ సజీవ్ చేతుల మీదుగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని మహాలక్ష్మికి లక్ష రూపాయల నగదు ప్రశంస పత్రం అందజేశారు...రెండవ ర్యాంక్ విద్యార్థిని సిరి ప్రియ కు 50,000/ లను నంద్యాల రవీందర్ రెడ్డి, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థిని కోమలి కి 20,000/ లను కొప్పుల రవీందర్ రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు, ప్రసంశా పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ షూ లను తమ స్వంత ఖర్చులతో అందజేస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు



## జిల్లాలో రైతు భరోసా నిధుల కింద రూ.167.33 కోట్లు

భువనగిరి, జూ1న్ 19 ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం పంట సీజన్ 2025కు సంబంధించి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియకు ఇటీవల ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఇందులో బాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో గురువారం నాటికి 1,90,897 మంది రైతుల ఖాతాల్లో 167.33 కోట్ల నిధులు సంబంధిత రైతుల ఖాతాలో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి ప్రతి మండలానికి గాను ఎంతమంది రైతులు లబ్ధిపొందారో, ఎంత మొత్తంలో నిధులు పంపిణీ చేయబడినదీ ప్రభుత్వం వివరాలు వెల్లడించింది.మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు ఉన్నాయి.అడ్డగుడూర్ మండలంలో7,130 మంది రైతులకుగానురూ.5,83,82,602ఆలేరు మండలం7,795 మంది రైతులకు గాను రూ.5,71,79,856,ఆత్మకూర్ మండలంలో8,90 మందిరైతులకుగాను రూ.7,22,56,100,గుండాల మండ ల ంలో10,065 మంది రైతులకు గాను రూ .7,73 ,96, 7 27మోత ్కూర్ మండలం6,779మందిరైతులకుగాను ూ.5,59,77,552,బి.పోచంపల్లి మండలంలో9,836 ంది రైతులకు గాను 6,76,83,610,భువనగిరి మండలంలో12,132 మంది రైతులకు గానురూ.8,38,55,976,బిబినగర్ మండలంలో7,713 మంది రైతులకు గానరూ.4,74,40,705,చౌటుప్పల్ మండలంలో10,090 మంది రైతులకు గానురూ. 7,28,45, 052,నారాయణపూర్ మండలంలో12,864మంది రైతులకు గాను రూ.9,65,99,5 30,రామన్నపేట మండలంలో 11,710 మంది రైతులకు గాను రూ.8,80,85,153,వలిగొండ మండలంలో 16,455 రైతులకుగాను రూ12,36,62,005బొమ్మలరామారం మండలంలో9,836 మంది రైతులకుగాను రూ.5,71, 11,141,మోటకొండూర ుమండలంలో7,285 మంది రైతులకు గాను.5,8 2,31,22 3,రా జపేట మండలంలో 9,863 మంది రైతులకు గాను రూ.7,57,83 ,986,తుర్క పల్లి మండలంలో 12,146 మంది రైతులకు గాను7,3 4,88,171,యాదగిరిగుట్ట మండలంలో 7,741 మంది రైతులకు గాను రూ.5,52,81,331 చొప్పున రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అయ్యాయి.

## ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను భవితో చేర్పించాలి

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన విత భవనాన్ని గురువారం ఆమె సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిత కేంద్రాలతో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలందరికి బంగారు భవిష్యత్ లాంటిదన్నారు. భవిత కేంద్రాల ద్వారా వీరికి కృత్యాధార పద్ధతులతో విద్యనందించడం జరుగుతుందని, అంతేకాక వారి మానసిక పరమైన లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తదుపరి విడతలో విద్యాశాఖ ద్వారా పెన్షన్లుఇచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఇప్పటి వరకు 25 కేంద్రాలు పరిశీలించినట్లు తెలిపారు.భవిత కేంద్రం పిల్లలకుమధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. భవిత కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్నారాయణఅమిత్, మండల విద్యాధికాశు అధికారి బాలునాయక్లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ బిక్షపతి, కమిషనర్ యూసుఫ్, ఎంపిడిఓ శేషగిరిశర్మ, సూపరింటెండెంట్ పి.కరుణాకర్రావు, ఐఈర్పి ఉపాధ్యాయురాలు ఇనుగుర్తి జ్యోతి, ఎపిఓ కళావతి, స్పెషల్ ఎడ్యుకేటర్లు వి.బ్రహ్మచారి, జి.కళ్యాణి, పిజివి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

